TGTEL/25/A0880

# నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY
మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు
- ఎడిటర్ డెస్క్ - 94906 17666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 170 మంగళవారం, మే 26, 2026, పేజీలు - 08 వెల : 4/-


## హైదరాబాద్ మెట్రోకు భారీ ఆర్థిక రుణం



**హైదరాబాద్, మే 25 :** హైదరాబాద్ మెట్రో రైలుకు భారీ ఆర్థిక ప్రయోజనం చేకూరింది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్‌తో (ఐఆర్ఎఫ్‌సీ) హైదరాబాద్ మెట్రో కీలక రీఫైనాన్సింగ్ ఒప్పందం కుదుర్చుకుంది. రూ.13,600 కోట్ల రుణ సదుపాయానికి సంబంధించిన ఈ ఒప్పందంపై (సోమవారం) ఢిల్లీలో సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్ కుమార్ దూబే, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు సమక్షంలో ఈ ఒప్పంద ప్రక్రియ పూర్తయింది. హైదరాబాద్ మెట్రోకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చే కీలక అడుగుగా ఈ ఒప్పందాన్ని అధికారులు అభివర్ణించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పట్టణ రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎస్ రామకృష్ణ రావు తెలిపారు. హైదరాబాద్ దేశ ఆర్థిక వృద్ధికి కీలక కేంద్రంగా ఎదుగుతోందని, మెట్రో కనెక్టివిటీ విస్తరణతో ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రకారం ప్రస్తుతం ఉన్న రుణాలను రీఫైనాన్స్ చేసేందుకు రూ.13,600 కోట్ల రుణం మంజూరు చేయనున్నారు. నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్లు, కమర్షియల్ పేపర్లు, వర్కింగ్ కాపిటల్ రీఫైనాన్సింగ్ కోసం ఈ నిధులను వినియోగించనున్నారు. 20 ఏళ్ల కాలపరిమితితో త్రైమాసిక చెల్లింపుల విధానంలో ఈ రుణ సదుపాయం ఇవ్వనున్నారు. భారత ప్రభుత్వం, ఐఆర్ఎఫ్‌సీ, ఎల్అండ్‌టీ, హైదరాబాద్ మెట్రో రైలు బృందాలకు సీఎస్ రామకృష్ణరావు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌కు సమర్థవంతమైన, సుస్థిరమైన ప్రజా రవాణా వ్యవస్థను విస్తరించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎస్ స్పష్టం చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా 8వేల మహిళ సంఘాల భవనాల
# శంకుస్థాపన కార్యక్రమం

- సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం? రేవంత్ రెడ్డి
- మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి అవుతుందని వెల్లడి
- మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తాం



**హైదరాబాద్ :** తెలంగాణలో మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం మహిళా వారోత్సవాలు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 8 వేల ఇందిరా మహిళా శక్తి భవనాలకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళాశక్తి భవనాలకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అన్ని కలెక్టరేట్‌లలో మహిళా సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు. నాణ్యమైన ఉత్పత్తులకు వాటిని చిరునామాగా మార్చండని పిలుపునిచ్చారు. గోడౌన్‌లకు స్థలాలు ఇస్తాం : ఆడబిడ్డల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్న రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. 29 నెలల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకు రూ.10 వేల కోట్లు ఆర్టీసీకి చెల్లించామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వడం కొంతమందికి నచ్చలేదని ఆరోపించారు. మహిళలను బస్సులకు యజమానులు చేశామని, అంబానీ, అదానీ చేసే పెట్రోల్ వ్యాపారం మహిళలు కూడా చేయాలనే బంక్‌లు పెట్టించామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, బ్యాంక్ లోన్లు చెల్లింపులో నిర్మల్ జిల్లా మహిళా సంఘాలు మొదటి స్థానంలో ఉన్నాయని ప్రత్యేకంగా అభినందించారు. బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని, మహిళా సంఘాల ఉత్పత్తుల కోసం గోడౌన్‌లకు స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళ దగ్గర నుంచే మిల్లర్లు వడ్లు తీసుకెళ్లేలా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటేనే : మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహిళా శక్తి సూపర్ బజార్‌లో మహిళలు పెట్టుబడి పెట్టాలని కోరారు. నాణ్యమైన ఉత్పత్తులకు మహిళా శక్తి సూపర్ బజార్‌లు చిరునామాగా మార్చండని తెలిపారు. సొంత చెల్లినే ఇంట్లో నుంచి వెళ్లగొడుతున్నారని, తాము మహిళలను ఆడపడుచుగా భావించి చీరలు పంచుతున్నామని, ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ప్రజా ప్రభుత్వం కలకాలం ఉంటుందని వివరించారు. మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన : రాష్ట్రవ్యాప్తంగా 8వేల మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన కార్యక్రమాన్ని సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. వర్చువల్‌గాస్వయం సహాయక సంఘాల మహిళలు, కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు."

## ప్రజా పాలన అంటే ఇదేనా..?
## రేవంత్ సర్కార్‌పై హరీష్ ఫైర్



**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చెప్పుకుంటున్న ప్రజా పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సం రక్షణ వ్యవస్థ తీవ్రంగా అస్తవ్యస్తమైందని పేద ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తాండూరు మరియు భద్రాచలం ప్రాంతాల్లో చోటుచేసు కున్న రెండు వేర్వేరు హృదయవిదారక సంఘట నలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ మేరకు ఆయన చేసిన ట్వీట్ చేశారు.'వికారాబాద్ జిల్లా తాండూరులో ఒక నిరుపేద గర్భిణీ స్త్రీ ప్రసవ వేదనతో తల్లడిల్లుతూ అత్యవసర సహాయం కోసం 108 అంబులెన్స్ సేవలకు పలుమార్లు ఫోన్ చేసింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా అంబులెన్స్ సకాలంలో స్పందించకపోవడంతో విధిలేక ఆమె రైల్వే ప్లాట్‌ఫారమ్‌పైనే బిడ్డకు జన్మని వ్వాల్సి వచ్చింది. ఒక గర్భిణీకి కనీస వైద్య రవాణా సదుపాయం కల్పించలేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్ట' అని హరీష్ రావు దుయ్యబట్టారు. అలాగే భద్రాచలంలో జరిగిన మరో సంఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఒక నిరుపేద కుటుంబంలో వ్యక్తి మరణిస్తే మృతదేహాన్ని గౌరవప్రదంగా స్వగ్రామానికి తరలించేందుకు భద్రాచలం ఏరియా ఆసుపత్రి యాజమాన్యం కనీసం ఒక ఉచిత అంబులెన్స్ కూడా సమకూర్చలేదన్నారు. దీనితో ఆ పేద కుటుంబ సభ్యులు తమ బంధువు శవాన్ని భుజాలపైనే మోసుకుంటూ వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రతికున్నప్పుడు ప్రాణాలు కాపాడటానికి అంబులెన్స్‌లు లేవు.. చనిపో యాక కనీస మానవీయ గౌరవంతో తీసుకెళ్ల డానికి వాహనాలు ఆయన తీవ్రంగా ఆక్షేపించారు.

## కేంద్ర ప్రభుత్వ దుర్మార్గమైన విధానాలతో
# రైతాంగం కష్టాల్లో ఉన్నారు



**ఖమ్మం జిల్లా, మే 25 :** దేశంలో అన్నిరకాల పంటలను తమ ప్రభుత్వం మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. వరి ధాన్యం కొనుగోళ్ల ఆలస్యం కావడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. ఇప్పుడు సిగ్గులేకుండా బీజేపీ నేతలు బస్సు యాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో కనీసం గన్నీ బ్యాగులు తీసుకురాలేని పరిస్థితి ఉందని అన్నారు. కేంద్రప్రభుత్వ దుర్మార్గమైన విధానాల కారణంగానే రైతాంగం కష్టాల్లో ఉన్నారని తెలిపారు. కనీసం డీజిల్ ఇవ్వకపోవటంతో ఎక్కడికక్కడా ధాన్యం రవాణా ఆగిపోయిందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు. పలు సంస్థలను నిర్వీర్యం చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని.. ఇంకా కొంటామని స్పష్టం చేశారు. (సోమవారం) యాతాలకుంట టన్నెల్‌ను మంత్రి పరిశీలించారు. యాతాల కుంట టన్నెల్ వద్ద అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందాలనేది తన చిరకాల వాంఛ అని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో గోదావరి పరీవాహక ప్రాంతం ఎక్కువ అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు గోదావరి ఆయకట్టు దక్కలేదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చివరి ప్రాంతమైన ఖమ్మానికి గోదావరి జలాలు అందలేదని ప్రస్తావించారు. ఎక్కువ భూభాగం ఎన్నెస్పీ కెనాల్ పైభాగం.. కింద భాగంలో గోదావరి ఉండటంతో నీరు అందలేదని అన్నారు. తాను తెలుగుదేశం పార్టీలో నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసి.. అప్పటి ముఖ్యమంత్రిని.. ఖమ్మానికి గోదావరి జలాలు అందించాలని కోరానని ప్రస్తావించారు. నల్గొండ ఫ్లోరైడ్ పీడిత ప్రాంతానికి మాజీ ఇరిగేషన్‌కు అవకాశం ఇచ్చారని తెలిపారు. గోదావరిపై మొట్టమొదట దేవాదుల ప్రారంభించామని చెప్పుకొచ్చారు.

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా
# స్టార్టప్‌లను ప్రోత్సహిస్తాం



**అమరావతి, మే 25 :** రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీ నుంచి వంద యునికార్న్ సంస్థలు ఏర్పాటు చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. వచ్చేది నాలెడ్జ్ ఎకానమీ అని.. దీనిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విలేజ్ టు గ్లోబల్ మార్కెట్ అనేది తమ ప్రభుత్వ నినాదమని ఉద్ఘాటించారు. ఒక పరిశ్రమ వ్యర్థాలు.. మరో పరిశ్రమకు ముడి సరుకుగా మారుతుందని వివరించారు. సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థ, ఎంఎస్ఎంఈ ఎకో సిస్టమ్ తయారు కావాలని ఆకాంక్షించారు. (సోమవా రం) విజయవాడలో ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ - 2026 జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదే..డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరిట ఓ కళావేదికను ఇవాళ ప్రారంభించుకుని ఎంఎస్ఎంఈ సమ్మిట్ - 2026 నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 4.4 ఎకరాల్లో 1.45 చదరపు అడుగుల స్థలంలో ఈ కన్వెన్షన్ సెంటర్ నిర్మించామని తెలిపారు. ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్ఎంఈలకు మాత్రమే ఉందని ప్రస్తావించారు. దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదేనని చెప్పుకొచ్చారు. ఏపీలో వనరులు వినియోగించుకునేలా ఎంఎస్ఎంఈలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీతో పాటు ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీలు తీసుకువచ్చామని సీఎం పేర్కొన్నారు. ఈ సమ్మిట్ ద్వారా స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్‌లు, నిపుణులు, బ్యాంకులు ఒకే వేదికపైకి వచ్చాయని వివరించారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద పెద్ద ఎత్తున పారిశ్రామిక యూనిట్‌లు ఏర్పాటు కావాలని సూచించారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు
## రైతుల ఖాతాల్లో రూ. 8,749 కోట్లు జమ

- రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు
- రైతుల ఖాతాల్లో రూ. 8,749 కోట్లు జమ
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నిరంతరం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ.. అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు బీజేపీ నేతలు రైతు ఘోస -- బీజేపీ భరోసా పేరుతో బస్సు యాత్రలు చేపట్టిందని దుయ్యబట్టారు. ఇది కేవలం ఒక రాజకీయ నాటకమని ఆయన కొట్టిపారేశారు. నిజంగా తెలంగాణ రైతులపై ప్రేమ ఉంటే ముందుగా రోజురోజుకు పెరిగిపోతున్న ఇంధన ధరలను తగ్గించి కేంద్రం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావంతో ట్రాక్టర్లు, మోటార్లు, రవాణా ఖర్చులు భారీగా పెరిగి రైతులపై సాగు వ్యయం భారమైందని దీనిపై బీజేపీ నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కొనుగోలు చేసిన ధాన్యంలో బాయిల్డ్ రైస్ సాంక్షన్ చేయడంలో లేవీ రైస్‌కు అనుమతులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపిస్తోందని విమర్శించారు. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా సాగుతోందని స్పష్టం చేశారు. అదనపు ధాన్యం కొనుగోలుకు కేంద్రం నిరాకరించినా రాష్ట్రం వెనకడుగు వేయలేదన్నారు. రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 8,575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## పద్మ పురస్కారాల ప్రదానం

- ధర్మేంద్ర తరపున పద్మ విభూషణ్ అందుకున్న హేమమాలిని



**న్యూ ఢిల్లీ :** రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి ఙా రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు పాల్గొన్నారు. ఇద్దరు పద్మవిభూషణ్, ఆరుగురు పద్మ భూషణ్, 58 మంది పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. బాలీవుడ్‌కు విశేష సేవలందించిన సినీ నటుడు ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించగా, ఆయన భార్య హేమమాలినీ రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. కళల విభాగంలో ఎన్. రాజమ్ పద్మ భూషణ్ పౌర పురస్కారాన్ని అందుకున్నారు.

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ప్రతిఇంటికి
# తాగునీరు అందిస్తాం



**హైదరాబాద్, మే 25:** లకూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్ సిటీలో 24 గంటల తాగునీటిని సరఫరా చేస్తా_మని అన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన తీరుగానే ప్రతి ఇంటికి మంచి నీరు అంది స్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆరే అని.. హైదరాబాద్‌లో 24 గంటల తాగునీరు ఇచ్చేది కూడా కేసీఆరే అని వెల్లడించారు. కాంగ్రెస్ పరిపాలన గురించి అవగాహన ఉంది కాబట్టే నగర ప్రజలు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని మాజీ మంత్రి అన్నారు. కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, భవనాలను ఓపెన్ చేస్తూ తామే చేశామని అబద్ధాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో కేవలం అభివృద్ధిపైన మాత్రమే దృష్టి సారించామని.. ఈసారి అధి కారంలోకి వచ్చాక పార్టీకి అండగా ఉన్న కార్యకర్త, నాయకుడికి తగిన అవకాశం, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నమోదు చేసిన దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. శ్రేణులు పనిచేయాలని నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# చిన్నారులకు అందిస్తున్న పోషకాహార భోజనాల తయారీ విధానాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్




**నమస్తే భారత్ :-**మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో 99 రోజులమరిపెడ మండలంలోని 99 రోజుల ప్రణాళికలో భాగంగా మరిపెడ ఆడిటోరియంలో నిర్వహించిన అంగన్వాడి వంట కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పోషకాహార భోజనాల తయారీ విధానాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే , పిల్లల ఆరోగ్యం మరియు భవిష్యత్తు దృష్ట్యా నాణ్యమైన ఆహారం అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పౌష్టికాహారం కీలకమని తెలిపారు.అంగన్వాడి సిబ్బందితో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు అందించే సేవల విషయం ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు సూచనలు చేశారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. మరిపెడ మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, ప్రజలకు అవసరమైన ప్రతి సేవను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రణాళికలో భాగంగా మరిపెడ ఆడిటోరియంలో నిర్వహించిన అంగన్వాడి వంట కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పోషకాహార భోజనాల తయారీ విధానాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పిల్లల ఆరోగ్యం మరియు భవిష్యత్తు దృష్ట్యా నాణ్యమైన ఆహారం అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పౌష్టికాహారం కీలకమని తెలిపారు. అంగన్వాడి సిబ్బందితో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు అందించే సేవల విషయం ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు సూచనలు చేశారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. మరిపెడ మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, ప్రజలకు అవసరమైన ప్రతి సేవను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది మరియు పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో కోర్టు విధుల సంపూర్ణ బహిష్కరణ

**●న్యాయవాది ఖాజా మోయిన్ఉద్దీన్ దారుణ హత్య పై బార్ అసోసియేషన్ తీవ్ర నిరసన**

**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్** :హైదరాబాద్లో న్యాయవాది ఖాజా మోయిన్ఉద్దీన్ గారిపై జరిగిన దారుణ అమానుష హత్యను ఖండిస్తూ భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కోర్టు విధుల సంపూర్ణ బహిష్కరణ మరియు నిరసన కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్ పిలుపు మేరకు భద్రాచలం కోర్టు పరిధిలోని సీనియర్, జూనియర్ న్యాయవాదులందరూ ఉదయం నుంచే స్వచ్ఛందంగా విధులకు దూరంగా ఉండి, ఈ నిరసనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం న్యాయవాదులంతా కోర్టు ప్రాంగణంలో సమావేశమై, అమరజీవి ఖాజా మోయిన్ఉద్దీన్ గారికి గీతాంజలి ఘటించారు. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారిలిలి మాట్లాడుతూ... ఖాజా మోయిన్ఉద్దీన్ గారిపై జరిగిన దారుణ హత్య యావత్ న్యాయవ్యవస్థకే తీరని లోటని, ఈ అమానుష ఘటనను బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడేందుకు, బాధితులకు న్యాయం చేకూర్చేందుకు నిరంతరం శ్రమించే న్యాయవాదులపై ఇలాంటి పగటి పూట దాడులు జరగడం అత్యంత విచారకరమని, ఇది యావత్ సమాజ రక్షణకే ఒక పెద్ద సవాల్ అని ఆందోళన వ్యక్తం చేశారు. సభలో వ్యక్తమైన తీవ్ర ఆందోళన ప్రకారం... దేశంలో మరియు రాష్ట్రంలో రోజురోజుకూ న్యాయవాదులపై దాడులు, బెదిరింపులు హద్దుమీరిపోతున్నాయని, వీటికి అడ్డుకట్ట వేయకపోతే న్యాయాన్ని రక్షించేవారే కరువవుతారని న్యాయవాద లోకం హెచ్చరించింది. న్యాయవాదులకు వృత్తిగత రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, తక్షణమే అసెంబ్లీలో కఠినమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని' ప్రవేశపెట్టి చట్టరూపం తీసుకురావాలని బార్ అసోసియేషన్ గట్టిగా డిమాండ్ చేసింది. లేనిపక్షంలో యావత్ రాష్ట్ర రాష్ట్ర న్యాయవాద లోకం ఏకమై విస్తృత స్థాయి పోరాటానికి వెనకాడబోమని స్పష్టీకరించింది .



అదేవిధంగా ఈ హత్యకి కారకులైనటువంటి నేరస్తులను పరిక్యగతిన పట్టుకొని ఫాస్ట్ ట్రాక్కోర్ట్ ద్వారా విచారణ జరిపించి నేరస్తులకు ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ తాతా లలిత, సీనియర్ న్యాయవాదులు పేరాల వెంకటేశ్వర్లు, బండారు అరుణ్ చంద్, అవులూరి సత్యనారాయణ,భజన సతీష్, ఎంవి రమ, సాధనపల్లి సతీష్, పాయం రవివర్మ, ఎస్.మల్లేష్, దాట్ల సంధ్య, బి రామకృష్ణ,వి. రవితేజ,సౌజన్య, చందన, కొత్తపల్లి రాంబాబు, ఎం శ్రీనివాస్, అరవింద్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ మేడారం తాడ్వాయి మండలం ములుగు జిల్లా విష జ్వరాలు ప్రబలితే కారకులు ఎవరు?



**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్** ములుగు జిల్లా తాడ్వాయి మండలం కేంద్రమైన పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో అటు ప్రజలు ఇటు ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది అధికారులు పేరుకుపోయిన చెత్త వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రజలు ప్రతి గ్రామాలలో ప్రాంతాలలో చెత్త నిల్వ ఉండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న అధికారులు ప్రాంతాల మీద అవగాహన లేక పారిశుద్ధ్య సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇవ్వకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే చెత్త నుండి వచ్చే దుర్గంధం వలన దోమల బారిన పడి మలేరియా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు ప్రజలకు సోకే అవకాశం ఉందని స్థానికులు భయపడుతున్నారు అధికారులుగా విధులు నిర్వహిస్తూ ఇక్కడే ఉండవలసిన పంచాయతీ సెక్రెటరీ గత మూడు నెలల రూము దొరకడం లేదని చెప్పడం హాస్యాస్పదమని స్థానిక నాయకులు ఆరోపిస్తున్నారు వారంలో మూడు రోజులు ఉద్యోగానికి వస్తున్నట్లు మిగతా రోజుల్లో అధికారులు ఎవరూ కనిపించడం లేదని ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే అధికారుల తీరు ఇలాగే ఉందని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారు పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టక కొంతమంది అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రజల ప్రాణాల మీదకు తెస్తుందని అన్నారు అలాగే స్పష్టమైన ఆదేశాలు జిల్లా కలెక్టర్లకు ఇచ్చారని వాటిని అమలు పరిచే తీరులో ఏ అధికారి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు చేపట్టే విధంగా హెచ్చరికలు జారీచేసిన పంచాయతీ అధికారులు మాత్రం జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక ప్రజల ఆరోపణలు. ఇప్పటికే మురుగు కాలువలు ఎక్కడికక్కడ డ్రైనేజీ వ్యవస్థ నాశనం అయిపోయిందని పారిశుద్ధ్య పనులు చేయించడంలో పంచాయతీ ఈవోలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కొన్ని రోజుల్లో రానున్న వర్షాలు వలన డ్రైనేజీలు పొంగి మురికిమయం అవడం ఖాయమని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ నిర్లక్ష్య ధోరణి వీడి




ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారులు చూపిన బాటలో విధులను నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడే విధంగా ప్రయత్నాలు మొదలు పెట్టాలని పన్నులు వసూలు చేసే విధానంలో ఉన్న శ్రద్ధ పారిశుద్ధం మీద కూడా చూపాలని స్థానిక ప్రజలు అధికారులకు విన్నవించుకుంటున్నట్లు తెలిపారు.





### మరిపెడ మండలం లచ్చ తండాలో గ్రామ సంఘాల ఫెడరేషన్ భవనానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్



**నమస్తే భారత్ :-**మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లచ్చ తండాలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ సంఘాల ఫెడరేషన్ భవనానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి సంఘాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామ సంఘాల ఫెడరేషన్ భవనం నిర్మాణం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు సౌకర్యవంతమైన వేదిక ఏర్పడుతుందని తెలిపారు. ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ప్రతి తండాకు అభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు తదితరులు. పాల్గొన్నారు.

### కల్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్



**నమస్తే భారత్ :-**మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో కల్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలుస్తూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ, ప్రతి పేద కుటుంబానికి భరోసాగా నిలుస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ సేవలు అభినందనీయం డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేస్తున్న ఎమ్మెల్యే నాయకత్వం ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోంది ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

### జాతి అస్తిత్వం కోసం మండే ఎండలో కాళ్ళకు చెప్పులు తీసి, చేతిలో సమ్మక్క తల్లి బాణంతో, తుడుందెబ్బ పోరుకేక విజయవంతం కోసం RK 76 జోడాయాత్ర మైపతి అరుణ్ కుమార్ అన్న చేస్తున్న ఆదివాసి పోరు కేకకి బండానీ వంశం సమ్మక్క తల్లి వదిలిన బాణం చుంచు రామ కృష్ణ జోడో యాత్ర



**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్** 46 డిగ్రీల ఎండ ఒక పక్క అనారోగ్య సమస్యలు ఉన్న జాతికి పట్టిన లంబాడా పీడ ఒదిలించటం కోసం ఓర్పుతో సాగుతున్న యాత్ర ఇది రండి కదిలి రండి అంతిమ యుద్ధంలో తాడో పేడో తేల్చుకుందాం నేను కదులుతున్న మీరు కదలండి నాకోసం నీకోసం కాదు ఆదిమ తెగల రక్షణ కోసం జూన్ -3 చరిత్రలో మరొక మైలురాయి అవ్వాలి పోడు భూముల రక్షణకు అండగా ఉండాలి నిరుద్యోగులకు ధైర్యం ఇచ్చి ఏజెన్సీ ఉద్యోగం అవ్వాలి లంబాడీల తొలగింపుకి ఈపోరాటం ఒక మార్గ దర్శం అవ్వాలి అంతిమ పోరాటం అస్తిత్వం కోసం అని కధలండి జోడో యాత్ర అంటే లంబాడిలా గుండెల్లో గుబులు యాత్ర.

### నిధుల సేకరణలో సైయెంట్ సెమికండక్టర్స్



**న్యూఢిల్లీ, మే 25:** ప్రముఖ చిప్‌ల తయారీ సంస్థపై యెంట్ సెమికండక్టర్ మరోసారి నిధులను సమీక రించింది. ఎడల్‌వైస్ నుంచి 30 మిలియన్ డాలర్లు లేదా రూ.286 కోట్ల నిధులను సేకరిం చినట్టు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. అంతర్జాతీయంగా చిప్‌ల వ్యాపారాన్ని మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ నిధులను సేకరించినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. వీటిలో 10 మిలియన్ డాలర్లు ఈక్విటీ పెట్టుబడులు కాగా, 20 మిలియన్ డాలర్ల నిధులు డెబిట్‌గా తీసుకున్నది.

### ప్రజా సేవ మరియు అట్టడుగు స్థాయి నిశ్చితార్థం మూలాలు కలిగిన యువ రాజకీయ వ్యక్తిగా ఉద్భవించిన షేక్ రఫత్ జహాన్ సోషల్ నెట్‌వర్కింగ్

సంస్థాగత పని మరియు రాజకీయ ప్రచారాలలో చురుకుగా పాల్గొనడం ద్వారా సమకాలీన ప్రాంతీయ రాజకీయాల్లో తనకంటూ ఒక సముచిత స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా నుండి రాజకీయంగా అనుసంధానించబడిన కుటుంబంలో జన్మించిన రఫత్, ప్రజా వ్యవహారాలు మరియు నాయకత్వం రోజువారీ జీవితంలో అంతర్భాగంగా మారిన వాతావరణంలో పెరిగారు. అతని తండ్రి, షేక్ సర్దార్ బాషా, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డితో సన్నిహిత రాజకీయ సంబంధాలను కలిగి ఉన్నారు, అతని సంక్షేమ-ఆధారిత పాలనా శైలి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యొక్క రాజకీయ ప్రకృతి దృశ్యంపై శాశ్వత ప్రభావాన్ని చూపింది. అతని కుటుంబ రాజకీయ అనుబంధం అతని మామ, అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ మెహబూబ్ బాషా ద్వారా మరింత విస్తరించింది. సహోద్యోగుల అభిప్రాయం ప్రకారం, చిన్నప్పటి నుండి రాజకీయ చర్చలు, అట్టడుగు స్థాయి క్రియాశీలత మరియు సామాజిక సేవకు గురికావడం నాయకత్వం మరియు సమాజ నిశ్చితార్థం పట్ల అతని ఆసక్తిని రూపొందించడంలో సహాయపడింది. రిఫత్ జహాన్ 25 ఫిబ్రవరి 2025న ఇబ్రహీం ఉల్ హక్‌ను వివాహం చేసుకున్నారు. తర్వాత అతను చురుకైన రాజకీయ వ్యక్తిగా ఎదిగాడు, అన్నా YSR కాంగ్రెస్ పార్టీ బ్యానర్‌లో చీవెల పార్లమెంటరీ నియోజకవర్గం నుండి ఎన్నికలలో పోటీ చేసి, ఆ తర్వాత పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.

## రిఫత్ జహాన్ 25 ఫిబ్రవరి 2025న ఇబ్రహీం ఉల్ హక్‌ను వివాహం చేసుకున్నారు



తర్వాత అతను చురుకైన రాజకీయ వ్యక్తిగా ఎదిగాడు, అన్నా YSR కాంగ్రెస్ పార్టీ బ్యానర్‌లో చీవెల పార్లమెంటరీ నియోజకవర్గం నుండి ఎన్నికలలో పోటీ చేసి, ఆ తర్వాత పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత, రఫత్ జహాన్ సామాజిక సంక్షేమ కార్యకలాపాలు, రాజకీయ సమావేశాలు, యువజన చర్చలు మరియు బహిరంగ కార్యక్రమాలలో పాల్గొనడం ప్రారంభించారు. అక్టోబర్ 2025 జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఆమె విజిబిలిటీ గణనీయంగా పెరిగిందని, ఇది తన రాజకీయ ప్రయాణంలో మైలురాయిగా అభివర్ణించిందని రాజకీయ పరిశీలకులు గమనిస్తున్నారు. ప్రచారం అతనికి విస్తృత ప్రజా గుర్తింపు మరియు సంస్థాగత అనుభవాన్ని అందించింది. ప్రధాన స్రవంతి రాజకీయాలకు సాపేక్షంగా కొత్తగా వచ్చినప్పటికీ, అతని వేగవంతమైన ఎదుగుదల రాజకీయ వర్గాల్లో దృష్టిని ఆకర్షించింది, ప్రత్యేకించి ప్రజల వ్యాప్తి మరియు క్రియాశీలతలో అతని చురుకైన ప్రమేయం. రాజకీయాలు మరియు ప్రజా జీవితంలో సుదీర్ఘ కుటుంబ నేపథ్యం అతని రాజకీయ విశ్వాసం మరియు నాయకత్వ లక్షణాలను మద్దతుదారులు ఆపాదించారు. ప్రస్తుతం AI MIM రివల్యూషన్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న రఫత్ జహాన్ యువత సాధికారత, ప్రజా జీవితంలో మహిళల భాగస్వామ్యం, విద్యాభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై ఆధారపడిన రాజకీయ దృక్పథాన్ని వ్యక్తీకరించారు. తన రాజకీయ తత్వశాస్త్రం గురించి చెబుతూ, రాజకీయాలను కేవలం అధికారాన్ని పొందే సాధనంగా చూడకూడదని, సమాజం మరియు ప్రజల పట్ల బాధ్యతగా చూడాలని ఆమె అన్నారు. సంస్థాగత మరియు ప్రజా వ్యవహారాల్లో తన పాత్రను విస్తరింపజేస్తూనే అట్టడుగు వర్గాల సంబంధాలను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నట్లు రాజకీయ సహచరులు చెబుతున్నారు. రాజకీయ మరియు సామాజిక వేదికలలో పెరిగిన దృశ్యమానతతో, నిజాయితీ, అంకితభావం మరియు సేవకు కట్టుబడి ఉంటూనే బలమైన ప్రజా వాణిగా ఉండటమే తన దీర్ఘకాలిక లక్ష్యమని రఫత్ జహాన్ నొక్కిచెప్పారు.

# కాంగ్రెస్ పాలనలోనే రోడ్ల అభివృద్ధి




**●రూ:1.35 లక్షలతో రోడ్డు పనులు ప్రారంభంలో**
**●జిల్లా కాంగ్రెస్ నేత ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి**

**నమస్తే భారత్ :-**మరిపెడ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రోడ్ల అభివృద్ధి సాధ్యమవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేకమంది పేదలకు సంక్షేమ పథకాలు పేదల దరి చేరాయని, సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో ఆగస్తేశ్వర స్వామి గుట్ట వద్దకు వెళ్ళు రోడ్డు పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. పంచాయతీ రాజ్ శాఖ నిధుల నుండి రూ 1,35 లక్షల వ్యాయంతో ఈ పనులకు అనుమతులు మంజూరైనట్లు యుగంధర్ రెడ్డి తెలిపారు. 365 జాతీయ రహదారి నుండి అగస్తేశ్వర స్వామిగుట్ట వద్దకు కిలోమీటర్ దూరం ఈ పనులను తొందరగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. చెరువు కట్టకు ఇరువైపులా ఉన్న జంగిల్ కటింగ్ తొలగించి, తారు రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.

ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ సోమన్న, ఉప సర్పంచ్ ఎస్ కె షరీఫ్, వార్డు సభ్యులు జినక ఉపేందర్, బోడ రామ్ సింగ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కుడితి నరసింహారెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు జినక ప్రమోద్, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, కరోబార్ అల్వాల యాదగిరి, నాయకులు బోడ రవి, మాజీ ఎంపీటీసీ జినక వీరయ్య, తల్లాడ లక్ష్మి కాంత్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పవర్ లిఫ్టింగ్‌లో పతకాల పంట

**●జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.**



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ :**హైదరాబాదులోని సనత్ నగర్‌లో సబ్ జూనియర్- జూనియర్, మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 4 బంగారు పతకాలు,1 రజిత పతకం, 2 కాంశ్య పతకాలు, మొత్తం మీద ఏడు పతకాలు సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. వీరిలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన మోడెమ్ వంశీకి బంగారు పతకం, డివి శంకర్రావుకు బంగారు పతకం, మహంతి వెంకటకృష్ణాజీకి కాంశ్య పతకం, పాల్వంచకు చెందిన పి రాజేష్‌కు బంగారు పతకం, దివాకర్‌కు రజిత పతకం, శేషుకు కాంశ్య పతకం, మణుగూరుకు చెందిన తోలెం పార్థు టెండూల్కర్‌కు బంగారు పతకం సాధించినట్లు తెలిపారు.

ఈ గెలుపొందిన క్రీడా కారులను, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, మరియు రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు మరియు గ్రీన్ భద్రాద్రి సభ్యులు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది.

# హైదరాబాద్ మెట్రోకు భారీ ఆర్థిక సాయం... రూ.13,600 కోట్లు రీఫైనాన్స్ కోసం ఒప్పందం

హైదరాబాద్ : మెట్రో రైలు సంస్థకు భారీ ఆర్థిక ప్రయోజనం లభించనుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భారతీయ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్‌తో రీ-ఫైనాన్సింగ్ కోసం ఒప్పందం చేసుకుంది. మొత్తం రూ.13,600 కోట్ల రుణాలకు సంబంధించి ఢిల్లీలో సంతకాలు జరిగాయి. ఈ రుణాల వల్ల మెట్రోపై ఉన్న ఆర్థిక భారం తగ్గుతుంది. అంతేకాదు, భవిష్యత్తులో విస్తరణ ప్రణాళికలకు కూడా అవకాశం కల్పిస్తుంది.హైదరాబాద్ మెట్రో రైల్ సర్వీసును పూర్తిగా స్వాధీనం చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం .. ఆర్థికంగా బలోపేతం చేసేలా కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ మొత్తం రూ.13,600 కోట్ల రుణాలను రీఫైనాన్స్ చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ మేరకు ఆ సంస్థ సీఎండీ మనోజ్‌కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు సమక్షంలో ఒప్పంద పత్రాలపై సోమవారం అధికారులు సంతకాలు చేశారు. ఈ రుణాన్ని 20 ఏళ్ల కాలపరిమితితో త్రైమాసిక పద్ధతిలో చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రోలోని 100శాతం వాటా ప్రభుత్వానికి బదిలీ అయిందని చెప్పారు. "నగరంలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.. దేశ ఆర్థికాభివృద్ధికి హైదరాబాద్ నగరం కీలక చోదకశక్తిగా ఎదుగుతోంది.. మెట్రో అనుసంధానం బలోపేతం వల్ల ట్రాఫిక్ తగ్గి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయి" అని తెలిపారు. ఈ సందర్భంగా రుణాన్ని రీఫైనాన్స్ చేసినందుకు సహకరించిన కేంద్రం, ఐఆర్‌ఎఫ్సీ,




ఎల్అండ్‌టీ, హైదరాబాద్ మెట్రో సంస్థ బృందాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమర్థవంతమైన, సుస్థిరమైన ప్రజా రవాణా వ్యవస్థను విస్తరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1, మూడు కారిడార్లలో 57 స్టేషన్లతో 69.2 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ కింద అభివృద్ధి చేసిన ప్రపంచంలోని అతిపెద్ద మెట్రో రైల్ ప్రాజెక్టులలో ఇది ఒకటి. ఈ నెట్‌వర్క్ ప్రస్తుతం ప్రతిరోజూ ఐదు లక్షలకు పైగా ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చుతోంది. ఈ రీఫైనాన్సింగ్, మెట్రో నెట్‌వర్క్‌ను కొత్త కారిడార్లలోకి విస్తరించడానికి, హైద రాబాద్ మహానగర అంతటా లాస్ట్-మైల్ కనెక్టివిటీని మెరుగుప రచడానికి తెలంగాణ ప్రభుత్వ ప్రణాళికలకు కూడా మద్దతు ఇస్తుందని భావిస్తున్నారు.ఈ ఫైనాన్సింగ్‌లో ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజులు, కమిట్‌మెంట్ ఛార్జీలు లేదా ముందస్తు చెల్లింపు జరిమానాలు లేవని ఐఆర్‌ఎఫ్సి స్పష్టం చేసింది. ఐఆర్‌ఎఫ్సికి చెల్లించాల్సిన బకాయి లను తీర్చడానికి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన బేషరతు హామీ, రాష్ట్ర ప్రభుత్వ గ్యారెంటీ, ఆర్బీఐ మద్దతు కలిగి డైరెక్ట్ డెబిట్ ఆదేశాలు ఉన్నాయి.

## సోమగూడెంలో ప్రభుత్వ భూమి కబ్జా.. అడ్డుకున్న గ్రామస్తులు



కాసిపేట, మే 25 : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం ఆకేనపల్లి శివారులోని సోమగూడెం రహదారి పక్కన గల సర్వే నెంబర్ 2పైక గల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ట్రాక్టర్ తో చదును చేస్తుండగా లంబాడి తండా(కే) గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రభుత్వ భూమిని కొంత మంది పట్టాలు ఉన్నాయని వస్తున్నారని, ఎన్నో ఏళ్లుగా ఇది ప్రభుత్వ భూమిగా ఉందని, రెవెన్యూ శాఖ బోర్డులు కూడా పెట్టారని గ్రామస్తులు పేర్కొన్నారు.సర్వే నెంబర్ పెద్దది కావడంతో పొజిషన్ వేరే దగ్గర ఉండగా రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమినే తమ భూమిగా చూపిస్తున్నారని, ఇది పూర్తిగా ప్రభుత్వ భూమి అని పేర్కొన్నారు. బెల్లంపల్లి రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో జీపీవోలు ప్రతిభ, దాస్ లు వచ్చి విచారణ చేపట్టారు. విచారణ చేసి సర్వే పూర్తి అయ్యే వరకు ఎటువంటి సూచించారు.

## మైనారిటీ శాఖలో షాడో మినిస్టర్ హల్చల్.. మంత్రి అజారుద్దీన్‌కు తెలియకుండానే సమీక్షలు



హైదరాబాద్ : రాష్ట్ర మైనారిటీ శాఖలో షాడో మినిస్టర్ హల్చల్ చేస్తున్నారనే ప్రచారం రాజకీయ, అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నామినేటెడ్ పోస్టులో ఉన్న ఓ నాయకుడు మైనారిటీ శాఖను తన గుప్పిట్లో పెట్టుకుని పెత్తనం చలాయిస్తున్నాడని జోరుగా ప్రచారం జరుగుతోంది. మంత్రి అజారుద్దీన్‌కు తెలియ కుండానే సమీక్షా సమావేశాలు సైతం నిర్వహి స్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి.జిల్లా స్థాయి నుంచి సెక్రటేరియట్ స్థాయి వరకు మైనారిటీ శాఖకు సంబంధించిన ఏ పనైనా తన అనుమతి లేకుండా జరగకూడదని అధికా రులకు సదరు లీడర్ హుకుం జారీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. అధికారులు లేదా స్థానిక నేతలు ఆయన్ను పక్కనబెట్టి నేరుగా ఉన్నత స్థాయి అధికారులను సంప్రదిస్తే.. స్వయంగా ఫోన్ చేసి క్లాస్ పీకుతాడని.. బదిలీ చేస్తానని బెదిరిస్తాడని కొందరు అధికారులు చెబుతున్నారు. దీంతో ఆయనతో వైరం పెట్టుకునే బదులు చేయి కలపడమే మేలు అనుకుని అతని ఇంటికి వెళ్లి మరీ పలువురు లీడర్లు, అధికారులు కలుస్తున్నారని చర్చ నడుస్తోంది.ఇటీవల ఉత్తర తెలంగాణలోని ఓ ఉమ్మడి జిల్లాకు సంబంధించిన మైనారిటీ శాఖ సమీక్ష వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించగా.. మైనారిటీ శాఖ మంత్రి లేకుండానే సదరు షాడో మినిస్టర్‌నే సమీక్ష చేపట్టడం మరింత చర్చకు దారి తీసింది. దీంతో అజారుద్దీన్‌కు కేవలం పేరుకే మంత్రి పదవి ఇచ్చారా? ఆయన డమ్మీ మంత్రేనా అని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

# 200 కోట్ల ఆస్తి వదులుకుంటే.. 10కోట్లు ఇస్తరట!.. అనన్య ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ డైరెక్టర్లు నితీశ్, అశోక్‌రెడ్డి ఆరోపణ

హైదరాబాద్ :పది కోట్లు తీసుకొని 200 కోట్ల విలువైన భూమిని వదులుకోవాలంటూ అధికార పార్టీ ఎంపీ ఒత్తిడి చేస్తున్నారని అనన్య ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు నితీశ్ విజయ్ వర్గియా, అశోక్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వారు ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాచారం గ్రామంలోని సర్వే నంబర్లు 93, 94, 95, 97, 98, 99లోని 34ఎకరాల 25 గుంటల భూమికి గత హక్కుదారులైన కంపెనీ దివాలా తీయడంతో పెట్టుబడి పెట్టిన వారు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించినట్టు తెలిపారు. 2023 ఫిబ్రవరిలో ఈ స్థలాన్ని ఎన్‌సీఎల్‌టీ కోర్టు వేలంలో రూ.35కోట్లు చెల్లించి తాము సొంతం చేసుకున్నామని పేర్కొన్నారు.బకాయిదారుల బాకీల చెల్లింపులు కూడా పూర్తయినట్టు తెలిపారు. తాజాగా హెచ్ఎస్ఆర్ కంపెనీ యజమానిగా చెబుతున్న శ్రీనివాస్‌రెడ్డి ఈ సంస్థతో 2018లోనే అగ్రిమెంట్ చేసుకున్నానని ముందుకు వచ్చాడని తెలిపారు. 2018 నుంచి 2023 వరకు కనీసం కోర్టుకు రాని శ్రీనివాస్‌రెడ్డి తనకు క్లయిమ్ కాలేదంటూ మెలికపెట్టాడని, అయితే ఆ అగ్రిమెంట్ చెల్లదని ఇప్పటికే కోర్టు చెప్పిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ భూమిని కబ్జా చేసేందుకు కాంగ్రెస్ మాజీ మంత్రి కొడుకైన అధికార పార్టీ ఎంపీ యత్నిస్తున్నాడని ఆరోపించారు. ప్రస్తుతం ఈ భూమిని మూడేండ్లుగా మ్యుటేషన్ చేయకుండా అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. దీనిపై కలెక్టర్, ఆర్డీవోలను కలిసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎంపీ ఒత్తిడి ఉన్నదని మ్యుటేషన్ చేయమంటున్నారని తెలిపారు.




సెటిల్‌మెంట్ చేసుకోవాలని పోలీసుల సలహాతమ భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారంటూ పోలీసులను ఆశ్రయిస్తే తమపైనే తప్పుడు కేసులు పెట్టారని నితీశ్, అశోక్‌రెడ్డి వాపోయారు. ఎన్‌సీఎల్‌టీ కోర్టు ద్వారా తీసుకున్న భూమిపై తప్పుడు కేసులు ఎలా పెడుతారని, ఇది ఏ చట్టంలో ఉన్నదని ప్రశ్నించారు. ఈ కేసును సీసీఎల్‌కు బదిలీ చేయగా, ఏసీపీ నర్సింహారెడ్డి తమను పిలిపించుకొని బెదిరిస్తున్నారని తెలిపారు. ఆ ఎంపీతో సెటిల్ చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు.
ఓఆర్ఆర్ ఎగ్జిట్ నం.10లో ఉన్న ఈ భూమి ప్రస్తుత మార్కెట్ ధర రూ.200 కోట్లకు పైగా ఉంటుందని తెలిపారు. రూ.10కోట్లకు వదులుక ోవాలని సీసీఎస్ పోలీసుల ద్వారా ఎంపీ ఒత్తిడి చేస్తున్నాడని పేర్కొన్నారు. సీసీఎల్‌లో పోలీసులు ఉదయం నుంచి రాత్రి వరకు కూర్చోబెడుతున్నారని, టార్చర్ చేస్తున్నారని వాపోయారు. కోర్టు ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తూ తప్పుడు కేసులు పెట్టారని, సీఎం రేవంత్ జోక్యం చేసుకోవాలని కోరారు. లేకుంటే సుప్రీంకోర్టు వరకు వెళ్లయినా న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# వడదెబ్బతో మరణిస్తే ప్రభుత్వం నుంచి రూ.4 లక్షల పరిహారం.. ఈ పనులు చేయడం తప్పనిసరి..!

హైదరాబాద్ :ఈ వేసవిలో తెలంగాణలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. ఎండల కారణంగా జనం వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ఆదివారం ఒక్క రోజే రాష్ట్రంలో 42 మంది వడ దెబ్బ తగిలి ప్రాణాలు కోల్పోయారు. దీన్ని బట్టి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మే 25న రోహిణి కార్తె ప్రారంభం కావడంతో ఎండల తీవ్రత మరింత పెరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.తెలంగాణలో ఎండలు తారెత్తిస్తున్నాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. ఉదయం 10 గంటలు దాటితే జనం ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. సాయంత్రమైనా సరే వేడి తీవ్రత తగ్గడం లేదు. అత్యవసర పనుల మీద బయటకు వెళ్తున్నవారు, కూలీలు, వయసు పైబడిన వారు వడదెబ్బతో అనారోగ్యం బారిన పడుతున్నారు. కొందరైతే పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోతున్నారు. తెలంగాణలో ఆదివారం ఒక్క రోజే 42 మంది వడదెబ్బతో ప్రాణాలు కోల్పోయారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో వడదెబ్బ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ఈ ఉమ్మడి జిల్లాల పరిధిలోకి వచ్చే పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ సోమవారం రెడ్ అలర్ట్ జారీ చేసింది.రాష్ట్రంలో మూడు రోజుల్లోనే 100



మందికిపైగా వడదెబ్బ కారణంగా ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. రోహిణి కార్తె ప్రభావంతో మే 25 నుంచి ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది.
రూ.4 లక్షల పరిహారం..కాగా వడదెబ్బతో మరణిస్తే తెలంగాణ ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలు రూ.4 లక్షల పరిహారం పొందొచ్చు. గతంలో ఈ పరిహారం రూ.50 వేలు మాత్రమే ఉండేది. అయితే వడదెబ్బను విపత్తుగా గుర్తించిన ప్రభుత్వం పరిహారాన్ని పెంచింది. అయితే వడదెబ్బ కారణంగా చనిపోయిన వారి కుటుంబ సభ్యులు పరిహారం పొందేందుకు కొన్ని కీలక పత్రాలను అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. పరిహారం పొందడానికి ఇవి తప్పనిసరి..తమ కుటుంబ సభ్యుడు వడదెబ్బతో చనిపోయాడని స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలి. అలాగే స్థానికంగా ఉండే ఆరోగ్య కార్యకర్త లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి, రెవిన్యూ సిబ్బందికి సైతం సమాచారం ఇవ్వాలి. వడదెబ్బ వల్లే చనిపోయాడని నిర్ధారించడం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించాలి.ఆ తర్వాత మరణ ధ్రువీకరణ పత్రం (డెత్ సర్టిఫికెట్), పోస్టుమార్టం రిపోర్ట్, పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్, ఆఫీసులో దరఖాస్తు చేసుకోవాలి.

## ముక్కల కొనుగోలులో జాప్యంపై రైతుల ఆందోళన.. కరీంనగర్ మార్కెట్ కమిటీ గేట్ మూసి వేసి ఆందోళన

ముకరంపుర, మే 25: కరీంనగర్ వ్యవసాయ మార్కెట్‌లో మక్క రైతులు సోమవారం ఉదయం ఆందోళనకు దిగారు. మార్కెట్‌కు వచ్చి 20 రోజులైనా కొనుగోలు చేసే దిక్కు లేక ఆందోళన బాట పట్టారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ మార్కెట్ కమిటీ మెయిన్ గేట్ ఎదుట బైఠాయించారు. మార్కెట్‌కు వచ్చే మామిడి రైతులు, కొనుగోలుదారులు, వ్యాపారులు లోపలికి రాకుండా మార్కెట్ కమిటీ మెయిన్ గేట్ మూసివేశారు. దీంతో మార్కెట్ ప్రధాన ద్వారం ముందు రద్దీ ఏర్పడి భారీగా వాహనాలు నిలిచిపోయాయి.మార్కెట్ లో గత నెల 20 న మార్క్‌ఫెడ్ తరఫునా డీసీఎంఎస్ మక్కల కొనుగోళ్లు చేపట్టింది. ఒక్కో రైతు మార్కెట్‌కు మక్కలు తెచ్చి 20 రోజులైనా ఇంతవరకు కొనుగోళ్లు జరగక ఎండలో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సంచులు అందుబాటులో లేకపోవడంతో రైతులే స్వయంగా వాటిని కొనుగోలు చేస్తున్నారు. ఇదంతా ఒకెత్తయితే బస్తాలను సకాలంలో



తూకం వేసి లారీల్లో లోడింగ్ చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ నిర్వాహకులు రైతుల ఇబ్బందులపై దృష్టి సారించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. గత 15 రోజుల క్రితం మార్కెట్ కు మక్కలు తెచ్చి పోసిన ఇంత వరకు ప్రభుత్వం కొనలేదని, ఊరి నుంచి మార్కెట్ కు వచ్చి పోవడానికి, తిండి కోసం రూ.500 దాకా ఖర్చు అవుతుందని బద్దిపల్లి, కొత్తపల్లికి చెందిన రైతులు తిరుపతి, బీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

## తిరుమల శ్రీవారి భక్తులకు రైల్వే శాఖ తీపి కబురు.. కొత్త ట్రైన్ సర్వీసులు, తెలంగాణలో ఆగే స్టేషన్లు ఇవే..



తిరుమల : శ్రీవారి భక్తులకు తీపి కబురు. జూన్ 1 నుంచి తిరుపతి - రక్సల్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం కానుంది. ఈ రైలు ప్రతి సోమవారం తిరుపతిలో, గురువారం రక్సల్‌లో బయలుదేరి పెద్దపల్లి, మంచిర్యాల, కాగజ్‌నగర్ మీదుగా సాగుతుంది. దీనివల్ల ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి తిరుపతి భక్తులతో పాటు జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఏపీ, కర్ణాటక వెళ్లే ప్రయా ణికులకు లబ్ధి చేకూరుతుంది. దీంతో పాటు ఇటీవల ప్రారంభమైన నాందేడ్-ధర్మవరం ఎక్స్‌ప్రెస్‌తో కలిపి పెద్దపల్లి మీదుగా తిరుపతికి ప్రయాణించే వారికి మరిన్ని రైల్వే సేవలు అందుబాటులోకి వచ్చాయి.కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల రైల్వే ప్రయాణికులకు, తిరుమల శ్రీవారి భక్తులకు రైల్వే శాఖ తీపి కబురు అందించింది. ఈ జిల్లాల నుంచి నేరుగా తిరుపతికి వెళ్లేందుకు వీలుగా సరికొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును అందు బాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. తిరుపతి - రక్సల్ - తిరుపతి (ట్రైన్ నంబర్లు 17433 / 17434) మధ్య నడవనున్న ఈ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించనున్నారు.

# పంట కొనాలని ఆందోళన చేశారని.. భట్టి విక్రమార్క ఇలాకాలో రైతులపై కేసు నమోదు

హైదరాబాద్ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గంలో రైతులపై కేసులు పెట్టారు. పంట కొనుగోలు చేయాలని ఆందోళనకు దిగినందుకు ముగ్గురు రైతులపై పోలీసులు కేసు నమోదు చేశారు.కల్లాల్లో కాంటాలు వేసిన మొక్కజొన్న బస్తాలను 55 రోజులు దాటినా ఇంకా తరలించడం లేదని ఆరోపిస్తూ రైతులు ఈ నెల 22వ తేదీన చింతకాని సొసైటీ కార్యాలయ గేటుకు శుక్రవారం తాళాలు వేసి ఆందోళన చేపట్టారు. కల్లాల్లో కాంటాలు వేసి 55 దాటినా బస్తాలను ఇంకా తరలించడం లేదని, కొందరు అధికారులు అధికార పార్టీకి చెందిన వ్యక్తులకు కొమ్ముకాస్తూ వారు చెప్పిన వారికే లారీలను పంపిస్తున్నారని ఆరోపించారు. ట్రక్ షీట్లు



ఇవ్వకుండా మిగిలిన రైతులను సొసైటీ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంటాలు వేసి ఇన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్నా ఇటు ప్రభుత్వం, అటు అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వాతావరణ పరిస్థితులు చూస్తుంటే ఎప్పుడు వర్షం వస్తుందో తెలియడం లేదని, వెంటనే ప్రభుత్వం స్పందించి సరుకును తరలించేందుకు లారీలను పంపించే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు.అయితే, మొక్కజొన్న పంట కొనుగోలు చేసి, తరలించి రైతులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం దాన్ని విస్మరించింది. ఉల్టా రైతులపైనే కేసు పెట్టింది. అధికారుల విధులకు ఆటంకం కలగించారని పొనుగోటి రత్నాకర్, సీతయ్య, ఆకుల చంద్రయ్య అనే రైతులపై కేసు నమోదు చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ ట్విస్ట్.. సిట్ ముందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అనుచరుడు

హైదరాబాద్ :తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు, కొడంగల్ కాంగ్రెస్ నేత శ్రీరాం రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. నేడు ఆయన బషీర్‌బాగ్ పాత సీపీ కార్యాలయంలో విచారణకు హాజరుకానున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి రాజకీయ, ఆర్థిక వ్యూహాలను తెలుసుకునేందుకు ఇంటెలిజెన్స్ అధికారులు శ్రీరాం రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారనే అనుమానంతో ఈ విచారణ జరగనుంది. అధికారులు ఆయన స్టేట్‌మెంట్‌తో పాటు సాంకేతిక ఆధారాలను సేకరించనున్నారు.తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను గత



కొంతకాలంగా కుదిపేస్తున్న వివాదాస్పద ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ కీలక నేత అయిన శ్రీరాం రెడ్డికి ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసుల నేపథ్యంలో నేడు ఆయన బషీర్ బాగ్‌లోని పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిట్ అధికారుల ముందు విచారణకు హాజరుకానున్నారు. ఈ పరిణామంతో ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు మరికొందరు కీలక వ్యక్తుల చుట్టూ బిగుసుకునే అవకాశం ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరందుకుంది.శ్రీరాం రెడ్డి కొడంగల్ నియోజక వర్గంలోని దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా సుదీర్ఘ కాలంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఆయన సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు తిరుపతి రెడ్డికి అత్యంత నమ్మకస్తుడైన ప్రధాన అనుచరుడిగా కొనసాగుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఇంటెలిజెన్స్ విభాగం రేవంత్ రెడ్డిని ప్రధానంగా టార్గెట్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు తిరుపతి రెడ్డిల వ్యక్తిగత వివరాలు వారి అంతర్గత రాజకీయ వ్యూహాలు, ప్రణాళికలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రహస్య సమాచారాన్ని సేకరించేందుకు నాటి ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారులు శ్రీరాం రెడ్డి ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు సిట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది.ఈ నేపథ్యంలో శ్రీరాం రెడ్డి ఫోన్‌ను చేశారు.

## తెలంగాణలో భానుడి భగభగలు.. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు, వడదెబ్బతో 58 మంది మృతి

హైదరాబాద్ :తెలంగాణలో తీవ్రమైన వడగాల్పులు కొనసా గుతున్నాయి. ఆదివారం కొమురం భీం ఆసి ఫాబాద్ జిల్లా దహేగాంలో అత్యధికంగా 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. గత ఏడు రోజు లుగా ఎండల తీవ్రత రికార్డు స్థాయికి చేరడంతో ఆదివారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా వ డదెబ్బకు గురై 58 మంది మరణించారు. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్య ధికంగా 20 మంది ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్ సహా మెజారిటీ ప్రాంతాలు పొడిగా ఉండగా.. కొన్ని జిల్లాల్లో చెదు రుమట్నదురు వర్షాలు



కురిశాయి. రాబోయే నాలుగు రోజుల పాటు ఇదే తీవ్రత కొనసాగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.తెలంగాణలో భానుడు భగ్గమంటున్నాడు. గత వారం రోజులుగా ఎండల తీవ్రత రికార్డు స్థా యికి చేరింది. ముఖ్యంగా చేస్తున్నాయి.

# తమిళనాడులో ఆట మొదలుపెట్టిన విజయ్.. ముగ్గురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేల రాజీనామా..



**తమిళనాడు:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ కొద్ది దూరంలో నిలిచినప్పటికీ మిత్ర పక్షాల సాయంతో అధికారంలోకి వచ్చిన విజయ్ తన ఆట మొదలుపెట్టారు. బలపరీక్షలో తనకు అను కూలంగా ఓటేసిన 25 మంది అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేల వర్గంలోని ముగ్గురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయి ంచారు. ఈ ముగ్గురు స్పీకర్‌కు రాజీనామా లేఖలు సమర్పించడం.. ఆయన వాటికి ఆమో దం తెలపడం చకచకా జరిగిపోయాయి. త్వరలో రానున్న ఉపఎన్నికల్లో ఈ ముగ్గురూ టీవీకే టికెట్ల మీద పోటీ చేసే అవకాశం ఉంది.కొత్త ప్రభుత్వం కొలువు దీరిన కొద్ది రోజులకే తమిళనాడులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండు వారాల క్రితమే ఎమ్మెల్యేలు ప్రమాణం చేయగా.. వారిలో ముగ్గురు నేడు (సోమవారం) రాజీనామా చేశారు. పెరుందురై ఎమ్మెల్యే ఎస్.జయ కుమార్, మధురాంతకం (ఎస్సీ రిజర్వ్‌డ్) ఎమ్మెల్యే మరగతం కుమారవేల్, ధరపురం (ఎస్సీ రిజర్వ్‌డ్) ఎమ్మెల్యే పి.సత్యభామ తమ పదవులకు రాజీనామా చేశారు. అన్నాడీఎంకేకు చెందిన ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు సోమవారం తమిళనాడు స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌కు తమ రాజీనామా లేఖలను సమర్పించగా.. స్పీకర్ వెంటనే ఆమోదం తెలిపారు.మే 13న అసెంబ్లీలో విజయ్ బలం నిరూపించుకున్న సమయంలో షణ్ముగం సారథ్యంలోని అన్నాడీఎంకే రెబల్ వర్గానికి చెందిన 25 మంది ఎమ్మెల్యేలు టీవీకే ప్రభుత్వానికి అనుకూలంగా ఓటేసిన సంగతి తెలిసిందే. వారిలో ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు.టీవీకే చీఫ్ కోఆర్డినేటర్, మంత్రి కేఏ సెంగొట్టాయన్ ఇచ్చిన మాట ప్రకారం ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. మీరు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే రానున్న ఉపఎన్నికల్లో మళ్లీ మిమ్మల్నే బరిలోకి దింపుతామని టీవీకే నుంచి వారికి హామీ వచ్చిందని సమాచారం.ధరపురం, పెరుందురై నియోజకవర్గాలు.. అన్నాడీఎంకేకు కంచుకోట లాంటి పశ్చిమ తమిళనాడులోని కొంగు ప్రాంతంలో ఉంటాయి. మధురాంతకం నియోజకవర్గం చెన్నై నగరానికి చేరువగా ఉంటుంది. తమ పదవులకు రాజీనామా చేసిన తర్వాత ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు టీవీకే కీలక నేత, మంత్రి ఆధవ్ అర్జునను ఆయన చాంబర్లో కలిశారు.

అయితే అన్నాడీఎంకే రెబల్ వర్గానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలు పార్టీ జనరల్ సెక్రటరీ ఎడప్పడి పళనిస్వామిని కలిశారు. తిరిగి పార్టీతో కలిసిపోతామని వీరు సంకేతాలు ఇచ్చారు. పి.హరిబాస్కర్, ఎస్.మోహన్, ఎస్ఎం సుగుమార్ అనే ముగ్గురు ఎమ్మెల్యేలు పళనిస్వామిని ఆయన నివాసంలో కలిశారు.మే 4న వెల్లడైన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో విజయ్ సారథ్యంలోని టీవీకే 108 సీట్లు సాధించి రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా నిలిచింది. కాంగ్రెస్, వీసీకే, కమ్యూనిస్టులు తదితర చిన్న పార్టీల మద్దతుతో మే 10న విజయ్ తమిళనాడు సీఎంగా ప్రమాణం చేశారు. బలపరీక్ష సమయంలో అన్నాడీఎంకే రెబల్ వర్గం కూడా విజయ్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడంతో ఆయన సునాయాసంగా బలపరీక్షలో నెగ్గారు. అయితే కీలక నిర్ణయాలు తీసుకోవడానికి విజయ్ మిత్ర పక్షాలపై అతిగా ఆధారపడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే అన్నాడీఎంకే చేయించి..

# కర్ణాటకలో నాయకత్వ మార్పు? ఢిల్లీ నుంచి సిద్ధరామయ్యకు పిలుపు

**కర్ణాటక:** ఇటీవల నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరి ఎన్నికలు ముగియడంతో కర్ణాటక కాంగ్రెస్‌లోని నాయకత్వ పోరు, మరోసారి అంతర్గత చర్చల్లోకి వచ్చింది.గత ఏడాది నవంబరులో నాయకత్వ మార్పుపై ఊహాగానాలు రాష్ట్రంలో రాజకీయ అనిశ్చితికి కారణమైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో కాంగ్రెస్ అధిష్ఠానం బ్రేక్‌ఫాస్ట్ భేటీలతో సంక్షోభాన్ని తాత్కాలికంగా నివారించగలిగింది. కానీ, ప్రస్తుతం పరిస్థితి మొదటికి వచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం సిద్ధరామయ్యను హస్తినకు రావాలని సమాచారం ఇవ్వడంతో ఆయన అనుచరులను వెంటేసుకుని పయనమయ్యారు.

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన క్యాబినెట్ సహచరులు, సన్నిహితులతో కలిసి ఢిల్లీకి బయలుదేరారు. దీంతో కర్ణాటకలో నాయకత్వం మార్పు తథ్యమనే వదంతులు వ్యాపించాయి. అధిష్ఠానం నుంచి పిలుపు రావడంతోనే ఢిల్లీకి వెళ్తున్నామన్న సిద్ధూ.. ఈ భేటీలో చర్చించే అంశం ఏమిటో తనకు తెలియదని అన్నారు. "నన్ను ఢిల్లీకి పిలిపించారు. చర్చించే అంశం ఏమిటో నాకు తెలియదు. నాకు మంగళవారం ఉదయం 11 గంటలకు ఒక సమావేశం ఉంది.





ఊహాగానాలు ఎప్పుడూ ఉంటాయి" అని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు డీకే శివకుమార్‌కు, సిద్ధరామయ్య మధ్య ఉన్న నాయకత్వ పోరును పరోక్షంగా సూచించాయి.ఢిల్లీ భేటీకి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు ఆహ్వానం అందలేదు. "హైకమాండ్ పిలిస్తే ఢిల్లీకి వెళ్తాను. ముఖ్యమంత్రి మార్పుపై మాట్లాడటం నా పని కాదు" అని ఈ వదంతులపై డీకే శివకుమార్ స్పందించారు. కర్ణాటకకు అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఈ ఏడాది జనవరిలో కాంగ్రెస్ దిగ్గజం డి. దేవరాజ్ ఉర్స్ పేరిట ఉన్న రికార్డును సిద్ధరామయ్య అధిగమించి చరిత్ర సృష్టించారు.

కర్ణాటకలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న అధికార పోరు కొత్త మలుపు తీసుకునే అవకాశం ఉందని, మే నెలాఖరులో జరిగే సమావేశంలో 'అన్ని సమస్యలు' పరిష్కారమవుతాయని వర్గాలు గతంలో తెలిపాయి. గత గురువారం నాయకత్వ మార్పుపై ప్రశ్నించగా.. "శివకుమార్ 'మంచి రోజు వస్తుంది" అని నర్మగర్భంగా సమాధానమిచ్చారు.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తయిన సందర్భంగా గత నవంబరులో నాయకత్వ మార్పుపై సంక్షోభం తొలిసారిగా తలెత్తింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత సీఎం పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య తీవ్రమైన పోటీ నెలకుంది. దీంతో చెరో రెండున్నరేళ్లు సీఎంగా ఉండాలని, ముందు సిద్ధరామయ్యకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం హామీ ఇచ్చినట్టు శివకుమార్ వర్గం గుర్తుచేసింది. ఆ తర్వాత కాంగ్రెస్, ఇరు వర్గాలతో వరుస సమావేశాలు, ఐక్యతను ప్రదర్శించేందుకు డీకే శివకుమార్, సిద్ధరామయ్యల మధ్య జరిగిన బ్రేక్‌ఫాస్ట్ భేటీల ద్వారా ఈ సంక్షోభాన్ని తాత్కాలికంగా వాయిదా వేయగలిగింది.

# 'యూనిఫాం సివిల్ కోడ్ వల్ల గిరిజనులకు ఎలాంటి నష్టం జరగదు': కుట్రలను నమ్మొద్దంటూ అమిత్ షా పిలుపు

**న్యూఢిల్లీ:** యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ) అమలుపై గిరిజన ప్రాంతాల్లో రేగుతున్న అపోహలు, అనుమానాలకు కేంద్ర ప్రభుత్వం గట్టి సమాధానం ఇచ్చింది. ఢిల్లీ వేదికగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ గిరిజన హక్కులకు, ఆచారాలకు ఎలాంటి భంగం వాటిల్లబోదంటూ నొక్కి చెప్పారు. అంతేకా కుండా నక్సలిజం ముగింపు, కాంగ్రెస్ పార్టీ హయాంలో గిరిజన సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్ వివరాలు, తాము పెంచిన బడ్జెట్ వివరాల గురించి కూడా వెల్లడించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. దేశవ్యాప్తంగా ప్రతిపాదిత యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ) అమలుపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా గిరిజన సమాజానికి అత్యంత కీలకమైన భరోసా ఇచ్చారు. యూసీసీ వల్ల గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు దెబ్బతింటాయంటూ జరుగుతున్న ప్రచారాలన్నీ కుట్రపూరితమైనవని ఆయన కొట్టిపారేశారు. ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట మైదానంలో ఆదివారం జరిగిన 'జనజాతి సాంస్కృతిక సమాగమం' ముగింపు సదస్సుకు ఆయన



ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగానే నరేంద్ర మోదీ ప్రభుత్వం తరపున హోం మంత్రిగా తాను స్పష్టమైన హామీ ఇస్తున్నానని.. యూసీసీలోని ఏ ఒక్క నిబంధన కూడా గిరిజన సమాజం లేదా వనవాసి సొసైటీని ఇబ్బంది పెట్టబోదని అమిత్ షా స్పష్టం చేశారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మినహాయింపులు..గిరిజన యోధుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా.. 'జనజాతి సురక్షా మంచ్' ఈ భారీ గిరిజన మహాసభను నిర్వహించింది. అయితే ముఖ్య అతిథిగా వచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షా.. యూనిఫాం సివిల్ కోడ్ గురించి మాట్లాడారు. ముఖ్యంగా యూసీసీ అమలు వల్ల గిరిజనులు తమ ఆచారాలు, సాంప్రదాయాల ప్రకారం జీవించే హక్కును కోల్పోతారనే భయంతో ఉన్నారని.. కానీ ఆ భయం అవసరం లేదని తేల్చి చెప్పారు. గిరిజనుల్లో నెలకొన్న ఈ భయాందోళనలను తొలగించడానికి అమిత్ షా గత ఉదాహరణలను ప్రస్తావించారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో యూసీసీని అమలు చేసినప్పటికీ.. అక్కడ గిరిజన సమాజాల జీవన విధానానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక నిబంధనల ద్వారా వారిని దీని పరిధి నుంచి పూర్తిగా వెలుపల ఉంచామని ఆయన గుర్తు చేశారు."యూసీసీ వల్ల మీ సాంప్రదాయాలకు ఎలాంటి హానీ జరగదు. కొందరు కావాలనే గందరగోళం సృష్టిస్తున్నారు. ఈ నిజాన్ని అడవులు, కొండ ప్రాంతాల్లోని ప్రతి గిరిజన గ్రామానికి తీసుకెళ్లి వారిలో అవగాహన కల్పించాలి" అని సభకు హాజరైన ప్రతినిధులకు ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా గిరిజన ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకున్న నక్సలిజంపై మోదీ ప్రభుత్వం సాధించిన విజయాన్ని అమిత్ షా ఈ సందర్భంగా గర్వంగా ప్రకటించారు. గత ఐదు దశాబ్దాలుగా దేశాన్ని పీడిస్తున్న నక్సల్స్ సమస్యను తమ ప్రభుత్వం దాదాపు తుడిచి పెట్టేసిందని, నేడు భారతదేశం నక్సల్స్ రహిత దేశంగా మారుతోందని చెప్పారు. గతంలో జరిగిన హింసాకాండ కారణంగా దాదాపు 40,000 మంది గిరిజనులు ప్రాణాలు కోల్పోయారని.. ఆ ఉగ్ర చట్రం నుంచి గిరిజన సమాజం ఇప్పుడు పూర్తిగా బయటపడిందని ఆయన పేర్కొన్నారు. ఇకపై గిరిజన ప్రాంతాలు, అడవులు, కొండ ప్రాంతాల్లో వేగవంతమైన వృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు సమయం ఆసన్నమైందని అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు .బలవంతపు మతమార్పిడులపై హెచ్చరిక. .గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న మతమార్పిడుల అంశంపై హోం మంత్రి తీవ్రంగా స్పందించారు. ఎవరినీ ఆశజూపి, ప్రలోభాలకు గురిచేసి బలవంతంగా మతం మార్చే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ తమ సొంత విశ్వాసాలు, సాంప్ర దాయాల ప్రకారం గౌరవంగా జీవించే ఆయన గుర్తుచేశారు.

# నేరస్తుడని తెలిసి ప్రేమకు నిరాకరణ.. యువతి ఇంటిపై పెట్రోల్ బాంబులతో దాడి..!



**తమిళనాడు:** తమిళనాడు కోయంబత్తూరు దారుణ ఘటన చోటుచేసుకుంది. తాను ప్రేమించిన వ్యక్తి నేర స్తుడు అని తెలిసి ఓ యువతి అతడిని దూరం పెట్టింది. అయితే తన ప్రేమను నిరాకరి ంచిందనే కోపంతో ఆ వ్యక్తి యువతి ఇంటిపై పెట్రోల్ బాంబుల దాడికి పాల్పడ్డాడు. కోయం బత్తూరు సమీపంలోని తొండముత్తూరు ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. యువతి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఒక నిందితుడిని అరెస్ట్ చేశారు. మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే.. కార్తీ అనే యువకుడు ఓ యువతిని ప్రేమించాడు. ఆమె కూడా అతడిని ఇష్టపడింది. అయితే సద రు యువకుడికి నేరచరిత్ర ఉన్నదనే విషయం తెలుసుకున్న తర్వాత యువతి అతడిని దూరం పెట్టింది. ప్రేమించేందుకు నిరాకరించింది. దాంతో యువతిపై కోపం పెంచుకున్న కార్తీ తన స్నేహితుడితో కలిసి బైకుపై యువతి ఇంటివైపు వెళ్లాడు. వెంట తీసుకెళ్లిన రెండు పెట్రోల్ బాంబులను ఆ ఇంటిపై వేశాడు.దాంతో యువతి ఇంటి ప్రవేశ ద్వారం వద్ద ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇది గమనించిన ఆమె కుటుంబసభ్యులు, చుట్టుపక్కల వారు వెంటనే స్పందించి నీళ్లు చల్లి మం టలను ఆర్పేశారు. దాంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గా యాలు కాలేదని యువతి కుటుంబసభ్యులు తెలిపారు. కాగా ఈ దాడికి సంబంధించిన దృ శ్యాలు అక్కడి సీసీటీవీ కెమెరాలో స్పష్టంగా రికార్డయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు కార్తీని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పరారీలో ఉన్న అతడి స్నేహితుడి కోసం గాలిస్తున్నారు.

# ఏఐఏడీఎంకేకు షాక్.. టీవీకేలో చేరనున్న ముగ్గురు రెబల్ ఎమ్మెల్యేలు

**తమిళనాడు:** తమిళనాడులో ఎన్నికల తర్వాత కూడా రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. కలిసి పోటీ చేసిన కూటమి నుంచి పార్టీలు బయటకు వస్తున్నాయి. ఒక కూటమి పార్టీ మరో కూటమి పార్టీకి మద్దతు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. కొందరు ఎమ్మెల్యేలు ఇతర పార్టీలకు మద్దతు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఏఐఏ డీఎంకే పార్టీ ఎమ్మెల్యేలు ముగ్గురు ఆ పార్టీకి రాజీనామా చేశారు. అధికార టీవీకే పార్టీలో చేరబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికల ఫలితాల అనంతరం చాలా మంది ఏఐఏడీఎంకే పార్టీ ఎమ్మెల్యేలు టీవీకేకు మద్దతు ప్రకటించారు. అప్పట్లో తిరుగుబాటు చేసిన ఎమ్మెల్యేల్లో ముగ్గురు తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌ను కలిశారు. అలాగే, మంత్రి ఆధవ్ అర్జునను కూడా కలిశారని తెలుస్తోంది. వీరంతా సీఎం విజయ్ ఆధ్వ ర్యంలోని టీవీకే పార్టీలో చేరాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇందుకోసమే వీరు ఏఐఏడీఎంకేకు రాజీనామా చేశారు. ముగ్గురు రెబల్ ఎమ్మెల్యేల్లో ఒకరైన కే



మరగతం కుమారవేల్.. టీవీకే అభ్యర్థిపై ఏడు వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. మరో ఎమ్మెల్యే ఎస్ జయకుమార్ డీఎంకే అభ్యర్థిపై గెలిచారు. మరో ఎమ్మెల్యే సత్యభామ డీఎంకే అభ్యర్థిపై విజయం సాధించారు. ఇటీవల జరిగిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు సహా 25 మంది ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలు టీవీకేకు అను కూలంగా ఓటు వేశారు.దీంతో వీరంతా టీవీకేలో చేరుతారని ప్రచారం జరిగింది. ఒకవేళ వీరంతా టీవీకేలో చేరితే ఆ పార్టీకి పూర్తి మెజ రిటీ లభిస్తుంది. ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందీ లేకుండా కొనసాగుతుంది. ఏఐఏడీఎంకే రెబల్ నేతలకు ఎస్పీ నాయకత్వం వహిస్తున్నారు.

# నేడే పద్మ అవార్డుల ప్రధానోత్సవం.. 66 మంది ప్రముఖులకు పురస్కారాలు అందించనున్న రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ:** దేశం కోసం నిశ్శబ్దంగా సేవలందిస్తూ.. సమాజ మార్పునకు కారణమైన అనామక వీరులకు భారత అత్యున్నత పౌర పురస్కారాల వేదికపై ఘన గౌరవం దక్కింది. రాష్టపతి భవన్‌లో జరిగే ప్రతిష్టాత్మక వేడుకలో 66 మంది ప్రముఖులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ అవార్డులను ప్రదానం చేయనున్నారు. అయితే ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ సహా ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఇతర కేంద్రమంత్రులు కూడా హాజరు కానున్నాయి. ఈ ప్రతిష్టాత్మక కార్యక్ర,మం పురస్కార గ్రహీతలకు సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం. దేశ అత్యున్నత పౌర పురస్కారాల ప్రదానోత్సవానికి రాజధాని ఢిల్లీ సిద్ధమైంది. రాష్టపతి భవన్‌లోని ప్రతిష్టాత్మక గణతంత్ర మండపం వేదికగా మే 25వ తేదీ సోమవారం జరగనున్న మొదటి పౌర పురస్కారాల ప్రదానోత్సవంలో భాగగా.. 66 మంది ప్రముఖులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ అవార్డులను



బహూకరించనున్నారు. ఈ ఘనమైన వేడుకకు ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

మొదటి విడతలో 66 పురస్కారాలు..ఈ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మొత్తం 131 పద్మ పురస్కారాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో ఐదు పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. అయితే ఈ రోజు జరగబోయే మొదటి విడత కార్యక్రమంలో భాగంగా రాష్ట్రపతి మొత్తం 66 అవార్డులను ప్రదానం చేయనున్నారు. వీటిలో రెండు పద్మ విభూషణ్, ఆరు పద్మ భూషణ్, 58 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. మిగిలిన విజేతలకు త్వరలోనే జరగబోయే రెండవ విడత పద్మ అవార్డుల కార్యక్రమంలో ఈ పురస్కారాలను అందజేస్తారని అధికారిక వర్గాలు వెల్లడించాయి.కళలు, సామాజిక సేవ, ప్రజా వ్యవహారాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వర్తక-వాణిజ్యం, వైద్యం, సాహిత్యం-విద్య, క్రీడలు, సివిల్ సర్వీసెస్ వంటి వివిధ రంగాలలో విశేష సేవలందించిన వారికి ఈ పురస్కారాలు దక్కాయి. అసాధారణ, విశిష్ట సేవలకు 'పద్మ విభూషణ్', ఉన్నత స్థాయి విశిష్ట సేవలకు 'పద్మ భూషణ్', ఏ రంగంలోనైనా విశిష్ట సేవలు అందించిన వారికి 'పద్మశ్రీ' అవార్డులను అందజేస్తారు.సామాన్యులకు పెద్దపీట..

ఈ ఏడాది పద్మ అవార్డుల ఎంపికలో కేంద్ర ప్రభుత్వం ఒక సరికొత్త సంప్రదాయాన్ని కొనసాగించింది. సమాజం కోసం తెరవెనుక ఉండి నిశబ్దంగా అద్భుతాలు సృష్టిస్తున్న 45 మంది అనామక వీరులకు ఈసారి అవార్డులలో పెద్దపీట వేశారు. దేశంలోని మారుమూల గ్రామాలు నుంచి వచ్చిన ఎంతో మంది సామాన్యులు ఈ జాబితాలో ఉన్నారు. వీరంతా తమ జీవితంలో ఎదురైన వ్యక్తిగత కష్టాలు, కన్నీళ్లు, కఠినమైన సవాళ్లను అధిగమించి తాము ఎంచుకున్న రంగాలలో రాణించడమే కాకుండా.. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్నారు.ముఖ్యంగా సమాజంలో వెనుకబడిన వర్గాలు, దళిత సమాజాలు, పురాతన గిరిజన తెగలకు చెందిన వారు ఈ పురస్కార గ్రహీతలలో ఉన్నారు. దివ్యాంగులు, మహిళలు, చిన్నారులు, దళితులు, గిరిజనుల అభ్యున్నతి కోసం తమ జీవితాలను అంకితం చేసిన వారు నేడు దేశ ప్రథమ పౌరురాలి చేతుల మీదుగా గౌరవాన్ని అందుకోనున్నారు. అయితే ఇలాంటి సామాన్య ప్రజల్లోని వ్యక్తులను ఈ పురస్కారాలకు ఎంపిక చేయడంపై దేశవ్యాప్తంగా ప్రశంసలు వ్యక్తం అవుతున్నాయి.

# "బాధితుల బాధను సౌండ్ బైట్స్‌గా మార్చకండి": త్విషా శర్మ మృతి కేసుపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మాజీ మోడల్ త్విషా శర్మ అనుమానాస్పద మృతి కేసులో సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసు కుంది. ఈ కేసు విచారణను నిష్పక్షపాతంగా జరిపేందుకు వీలుగా దీనిని సీబీఐకి అప్పగి స్తున్నట్లు కేంద్రం ప్రకటించగా.. ఇదే సమ యంలో మీడియా ట్రయల్స్‌పై సుప్రీం కోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. బాధితుల వ్యక్తిగత బాధను వార్తా విశేషాలుగా మార్చ వద్దంటూ మీడియాకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం. దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన మాజీ మోడల్ త్విషా శర్మ అనుమా నాస్పద మృతి కేసుపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు దర్యాప్తు, దీనికి సంబంధించిన పరిణామాలను నివేదించే సమయంలో మీడియా సంస్థలు అత్యంత ఓపికతో, సంయమనంతో



వ్యవహరించాలని కోర్టు స్పష్టం చేసింది. బాధితుల వ్యక్తిగత బాధను కేవలం వార్తా విశేషాలుగా మార్చవద్దని హితవు పలికింది. ఈ ఘోర ఉదంతంపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని.. దర్యాప్తు నిష్పక్షపాతంగా సాగుతుందని న్యాయస్థానం భరోసా ఇచ్చింది. అత్తారింట్లో అనుమానాస్పద మృతి..ఈ కేసు నేపథ్యాన్ని పరిశీలిస్తే.. మే 12వ తేదీన మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని కటారా హిల్స్ ప్రాంతంలో ఉన్న తన అత్తారిం ట్లో త్విషా శర్మ ఉరివేసుకుని ప్రాణాలు కోల్పోయింది. అయితే ఇది ఆత్మహత్య కాదని, అదనపు వరకట్న వేధింపుల వల్లే ఆమె మృతి చెందిందని త్విషా కుటుంబ సభ్యులు మొదటి నుంచి ఆరోపిస్తున్నారు. చనిపోయేలా ఆమెను మానసికంగా ప్రేరేపించారని భోపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న త్విషా భర్త సమర్థ్ సింగ్ వృత్తిరీత్యా న్యాయవాది కాగా.. ఆమె అత్త గిరిబాలా సింగ్ మాజీ న్యాయమూర్తి కావడం గమనార్హం. నిందితులు ఇద్దరూ చట్టపరమైన వ్యవస్థలతో సంబంధాలు ఉన్నవారే కావడంతో.. స్థానిక పోలీసుల దర్యాప్తు పక్షపాతంగా సాగే అవకాశం లేదనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే పోలీసులు వారిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కీలక నిందితుడైన సమర్థ్ సింగ్‌ను ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు.మీడియా విచారించింది.


# విజయ్ ప్రభుత్వం రెండేళ్లకు మించి ఉండదు.. అలా చేయమంటూ ఉదయనిధికి స్టాలిన్ సలహా

**తమిళనాడు:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ నాయకత్వంలోని టీవీకే విజయం సాధించి, కాంగ్రెస్ సహా చిన్నా చితకా పార్టీల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయిత్త, ఈ ప్రభుత్వం పూర్తికాలం అధికారంలో ఉండదని తాజాగా ప్రతిపక్ష పార్టీ డీఎంకే అధినేత జోస్యం చెప్పారు. విజయ్ పార్టీ 107 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలిచింది. కానీ, సాధారణ మెజార్టీకి 10 సీట్లు తక్కువ కావడంతో సంకీర్ణ ప్రభుత్వాన్ని విజయ్ ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే.జోసెఫ్ విజయ్ నాయకత్వంలో తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వ మనుగడపై మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. టీవీకే సర్కారు రెండేళ్లు కూడా కొనసాగదని స్టాలిన్ జోస్యం చెప్పారు. శనివారం జరిగిన డీఎంకే యువజన విభాగం నిర్వా హకుల



సమావేశంలో స్టాలిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితులకు అను గుణంగా యువజన విభాగం సోషల్ మీడి యాలో చురుకుగా ఉండాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని స్టాలిన్ పిలుపునిచ్చారు.సొంతంగా కంటెంట్ క్రియేట్ చేసేలా యూత్ వింగ్‌క వర్క్‌షాపులను నిర్వహి ంచాలని ఉదయనిధి స్టాలిన్‌కు డీఎంకే అధినేత సలహా ఇచ్చారు. సినీ గ్లామర్ వల్లే టీవీకే టీవీకే గెలిచిందని, ఇది రాజకీయ చైతన్యం ఏ మాత్రం కాదని అన్నారు. ఈ ఆకర్షణ తాత్కాలికమేనని, ఈ సర్కారు రెండేళ్లు కూడా కొనసాగదని వ్యాఖ్యానించారు. తల్లిని పిల్లలు వెతికినట్టు జనం కొద్దిరోజుల్లో డీఎంకేను వెతుక్కుంటూ వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి కొద్ది రోజుల ముందు కూడా విజయ్ ప్రభుత్వం ఎక్కువ రోజులు అధికారంలో ఉండరని, మధ్యంతర ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని డీఎంకే కార్యకర్తలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.డీఎంకే యూత్ విభాగం కార్యదర్శి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ దాటకుండా తమ కూటమిలోని పార్టీల దయాదాక్షిణ్యాలతోనే టీవీకే అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. తమ మిత్రపక్షాలు కొన్ని స్టాలిన్ అనుమతితో విజయ్‌కు మద్దతు ఇస్తే.. రెండు దశాబ్దాలు తమతో కలిసున్న కాంగ్రెస్ మాత్రం ఉదయనిధి విమర్శించారు.

# రోళ్లు పగిలే ఎండల వెనుక ఉన్న జ్యోతిష రహస్యం- రోహిణి కార్తె విశిష్టత ఇదే!



తెలుగు పంచాంగం ప్రకారం ఒక ఏడాదిలో 27 కార్తెలు ఉంటాయి. పూర్వకాలంలో రైతులు ఈ కార్తెల ఆధారంగానే వర్షాలు అంచనా వేసి పంటలు పండించే వారు. వాతావరణంలో మార్పులు కూడా కార్తెలకు అనుగుణంగానే జరుగుతాయి. పూర్వం మన పెద్దలు కూడా ఏ కార్తెలు ఎలా ఉంటుందో ఠక్కున చెప్పేసే వారు. ఈ క్రమంలో వేసవి కాలంలో వచ్చే రోహిణి కార్తెలో రోళ్లు సైతం పగిలేంత ఎండలు ఉంటాయని వారు ఆ రోజుల్లోనే విశ్లేషించి చెప్పేవారు. మే 25, సోమవారం నుంచి రోహిణి కార్తె ప్రవేశిస్తున్న సందర్భంగా అసలు కార్తెలు ఎలా ఏర్పడతాయి? రోహిణి కార్తె విశిష్టత ఏమిటి? కార్తెలకు వాతావరణ మార్పులకు ఉన్న సంబంధం ఏమిటి? అనే ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం.

కార్తె అంటే ఏమిటి కార్తెలు ఎలా ఏర్పడతాయి?
భారతీయ జ్యోతిషశాస్త్రం, వ్యవసాయ ఆధారిత పంచాంగం ప్రకారం సూర్యుడు ఒక నిర్దిష్ట నక్షత్రంలో సంచరించే కాలాన్ని కార్తె అంటారు. తెలుగు పంచాంగం ప్రకారం మనకు మొత్తం 27 నక్షత్రాలు ఉన్నాయి. సూర్యుడు ఒక్కో నక్షత్రంలో ప్రవేశించి ఆ నక్షత్రంలోనే సుమారు 13 నుంచి 14 రోజుల పాటు ఉంటాడు. ఈ 14 రోజుల కాలాన్ని ఒక కార్తెగా పేర్కొంటారు. సూర్యుడు ఏ నక్షత్రంలోకి ప్రవేశిస్తే ఆ నక్షత్రం పేరుతో కార్తె ఏర్పడుతుంది. ఈ ప్రకారంగా చూస్తేఏడాదిలో మొత్తం 27 కార్తెలు ఉంటాయి.
కార్తెలకు అనుగుణంగా వాతావరణ మార్పులు ఉంటాయా?పూర్వం మన పెద్దలకు శాస్త్రీయ జ్ఞానం అంతగా లేకపోయినా వారి అనుభవంతోనే వాతావరణాన్ని అంచనా వేసి ఈ సమయంలో ఇలా ఉంటుందని కచ్చితంగా చెప్పగలిగే వారు. నేటి ఆధునిక యుగంలో భూతాపం పెరగడం వల్ల వాతావరణంలో కొన్ని అసహజ మార్పులు ఉన్నప్పటికీ ఎక్కువ భాగం వాతావరణం మార్పులు కార్తెలను అనుసరించే ఉండటాన్ని గమనించవచ్చు. ఉదాహరణకు రోహిణి కార్తెలో రోళ్లు పగులుతాయని, వర్షాకాలంలో వచ్చే జ్యేష్ఠ కార్తె జడిపిస్తుందని, మూల కార్తె ముంచెత్తుతుందని ఇలా ఆయా కార్తెల్లో ఏర్పడే వాతావరణ మార్పులను అనుసరించి ఈ సామెతలు పుట్టాయి. ఈ సందర్భంగా అసలు రోహిణి కార్తె విశిష్టత ఏమిటి? ఆ సమయంలో వాతావరణంలో వచ్చే మార్పుల గురించి తెలుసుకుందాం.రోహిణి
తెలుగు పంచాంగం ప్రకారం సూర్యుడు రోహిణి నక్షత్రంలో ప్రవేశించడంతో మొదలయ్యే రోహిణి కార్తె తిరిగి సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే వరకు దాదాపు 15 రోజుల పాటు కొనసాగుతుంది. రోహిణి కార్తె అనేది హిందూ జ్యోతిష, వ్యవసాయ పంచాంగాల ప్రకారం ఎండలు అత్యంత తీవ్రంగా ఉండే సమయం. ఈ సమయంలో రోళ్లు పగిలేంత ఎండలు, వడగాలులు, ఉక్కపోత ఎక్కువగా ఉంటాయి.
ఈ ఏడాది రోహిణి కార్తె ఎప్పటి నుంచి?
ఈ ఏడాది మే 25 సోమవారం నుంచి రోహిణి కార్తె ప్రారంభమై, తిరిగి జూన్ 7, ఆదివారం వరకు కొనసాగుతుంది. జూన్ 8, సోమవారం నుంచి మృగశిర కార్తె ప్రారంభం అవుతుంది.
రోహిణి కార్తెలో ఎండలు ఎక్కువ ఎందుకు?
రోహిణి కార్తెలో భూమిపై సూర్యకిరణాలు నిటారుగా పడటం వల్ల ఉష్ణోగ్రతలు అమాంతం పెరుగుతాయి. సకల జీవరాశి ఈ తీవ్రమైన వేడిమికి అల్లాడిపోతుంది. వ్యవసాయ రీత్యా వర్షాకాలానికి ముందు నేలను సిద్ధం చేయడానికి, కొన్ని ప్రత్యేక రకాల వరి నార్లు పోయడానికి ఈ కార్తెను వ్యవసాయంలో ముఖ్యమైన కాలంగా భావిస్తారు.
పురాణ విశ్వాసాలువిష్ణు పురాణంలో కూడా రోహిణి కార్తె తీవ్రత గురించిన ప్రస్తావన ఉంది. రోహిణి కార్తె ఎండల తీవ్రతను తట్టుకోవడం సామాన్యం కాదని, ఈ కష్టాన్ని భరించడం వల్ల పూర్వ జన్మ పాపాలు హరించి, దైవానుగ్రహాన్ని పొందవచ్చునని పురాణ వచనం.
భయపెట్టే రోహిణి కార్తె ఎండలు
రోహిణి కార్తెలో సూర్యభగవానుడు భగ భగ మండిపోతూ ఉంటాడు. నాలుగు నెలలుగా వచ్చే వేడి గాలులు ఒక ఎత్తు అయితే, కేవలం రోహిణి కార్తె సమయంలో మాత్రం నేరుగా రోళ్లు పగిలేంత ఎండలు పెరిగిపోతాయి. ఈ పక్షం రోజుల్లో సూర్యుని తీవ్రత తీవ్ర స్థాయికి చేరుకుని, మృగశిర కార్తె నుంచి కొద్ది కొద్దిగా క్రమంగా తగ్గుతుంది.రోహిణి కార్తెలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?ఎండ తీవ్రత అధికంగా ఉండే రోహిణి కార్తెలో వీలైనంత వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నీడ పట్టున ఉండటం మంచిది. ఈ పదిహేను రోజుల పాటు ప్రతిరోజూ సూర్యోదయం సమయంలో సూర్యునికి అర్ఘ్యం సమర్పించి ఆదిత్య హృదయం పారాయణ చేయడం, సూర్య నమస్కారాలు చేయడం వల్ల సూర్యుని అనుగ్రహాన్ని పొందవచ్చు.
ఆరోగ్య ప్రదాతప్రతిరోజూ "ఓం సూర్యాయ నమః" అనే మంత్రాన్ని జపించడం వల్ల ఎండ వల్ల కలిగే అనారోగ్య సమస్యల నుంచి రక్షణ లభిస్తుంది.ఈ దానాలు శ్రేష్ఠం
సూర్య తాపం అధికంగా ఉండే రోహిణి కార్తెలో నీటితో నిండిన కుండను దానం చేయడం, చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీరు పంపిణీ చేయడం అత్యంత పుణ్యప్రదమని శాస్త్రం చెబుతోంది. అలాగే మామిడి పండ్లు, పాదరక్షలు, గొడుగులు దానం చేయడం కూడా మంచిది.గ్రహ దోషాలు తొలగించే శ్రీకృష్ణుని పూజశ్రీకృష్ణుని జన్మ నక్షత్రం రోహిణి నక్షత్రం కాబట్టి సూర్యుడు రోహిణి కార్తెలో సంచరించే రోహిణి కార్తె సమయంలో ప్రతిరోజూ బాల

# బహుభాషా నైపుణ్యంతో మెదడుకు మేలు - అందుకే పిల్లలకు ఎక్కువ భాషలు నేర్పించాలట!



అప్పుడప్పుడే మాటలు నేర్చుకొంటున్న చిన్నారులు స్కూల్లో చేరే వరకు కుటుంబ సభ్యుల మధ్యే ఉంటారు. దీంతో పేరెంట్స్, ఇంట్లో వాళ్లు ఏ భాష మాట్లాడితే దాన్నే అనుకరిస్తుంటారు. స్కూల్?కు వెళ్లడం మొదలు పెట్టిన తర్వాత హిందీ, ఇంగ్లీషు వంటి భాషలు సైతం తమ సిలబస్‌లో భాగంగా నేర్చుకొంటారు. ఈ క్రమంలో కొందరు తాము నేర్చుకొన్న భాషల్లో రాయడం, చదవడం వరకు మాత్రమే పరిమితం అవుతారు. ఇంకొందరు వాటిలో అనర్గళంగా మాట్లాడే నైపుణ్యాల్ని సంపాదించగలుగుతారు. ఇలా బహుళభాషాలు మాట్లాడగలిగే చిన్నారుల్లో, మెదడు చాలా చురుగ్గా పనిచేయడంతో పాటు జ్ఞాపకశక్తీ పెరుగుతుందంటున్నారు నిపుణులు. మరి, ఎక్కువ భాషలు నేర్చుకోవడం వల్ల చిన్నారులకు కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకు మల్టీటాస్కింగ్! : ఈ తరం చిన్నారులు ఎంతో చురుగ్గా ఉంటున్నారు. చిన్నవయసులోనే ఎన్నో కొత్త విషయాలను నేర్చుకొంటున్నారు. ఓ వైపు చదువుకొంటూనే, మరో వైపు తమకు నచ్చిన వ్యాపకాల్లో రాణిస్తున్నారు. అయితే, సాధారణ చిన్నారులతో పోలిస్తే, ఎక్కువ భాషలు నేర్చుకొన్న పిల్లలు మరింత చురుగ్గా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో మనం ఏ భాషలో ప్రశ్న సంధిస్తే తిరిగి అదే భాషలో సమాధానమివ్వగల సామర్థ్యం వారికి ఉంటుందట. ఒకే సమయంలో వేర్వేరు భాషల్లో మాట్లాడినప్పటికీ దానికి తగిన విధంగా వారు మారిపోగలరని పేర్కొంటున్నారు. దీన్నే ఇంగ్లిష్‌లో 'జగ్లింగ్ స్కిల్స్' (జీబస్త్రప్త్రశ్రీఅఅస్త్ర ంఎఱశ్రీశ్రీం) అని పిలుస్తారు. ఇలాంటి వారికి మల్టీ టాస్కింగ్ స్కిల్స్ ఎక్కువగా ఉంటాయట. అంతే కాదు, చిన్నారుల దృష్టిని మరల్చాలని ఇతరులు ప్రయత్నం చేసినప్పటికీ అది సఫలం కాదట. ఇలాంటి పిల్లలు భవిష్యత్తులో మల్టీ మారతారని తెలియజేస్తున్నారు. అంతేకాదు, వెంట వెంటనే విభిన్నమైన పనులు చేయడ ంలోనూ నేర్పరులుగా రాణిస్తారని వివరిస్తు న్నారు. ఎక్కువ భాషలు నేర్చుకొన్న చిన్నారుల్లో ఒకే సమయంలో రెండు పనుల్ని చేయగలిగే సామర్థ్యం పెరుగుతుందని పలు అధ్యయనాల్లో తేలింది.మెదడు చురుగ్గా : భాషలు పనిచేయడానికి సంబంధం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఎలాగంటే, ఒకటి కంటే ఎక్కువ భాషలు నేర్చుకొన్నప్పుడు వాటికి సంబంధించిన పదజాలమంతా బ్రెయిన్?లో నిక్షిప్తమై ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచుతుందట. అంతేకాదు, ఏ భాషనైతే మాట్లాడు తున్నామో, దానికి సంబంధించిన పదజాలాన్ని మాత్రమే ఎంచుకొనేలా మెదడు వేగంగా స్పందిస్తుందని అంటున్నారు. ఇలా మెదడుకు చురుకుదనం అలవాటవుతుందట. దీనికి సంబంధించి నిర్వహించిన వివిధ పోటీల్లో ఒకే భాషపై పట్టున్న వారి కంటే రెండు కంటే ఎక్కువ భాషలు మాట్లాడగలిగే వారు చాలా చురుగ్గా ఉన్నట్లు కొన్ని పరిశోధనల్లో గుర్తించాత్రణ : పిల్లలకు సంతోషమొచ్చినా, కోపమొచ్చినా వారిని నియంత్రించడం కష్టం. కానీ, ఒకటి కంటే ఎక్కువ భాషలు తెలిసిన చిన్నారులు మాత్రం తమ భావోద్వేగాలను తామే నియంత్రించుకునే అవకాశం ఎక్కువగా ఎలాగంటే, ఎక్కువ భాషలు తెలిసిన పిల్లలు ఒక భాషలో మాట్లాడుతున్నప్పుడు దానికి సంబంధించిన పదాలను మాత్రమే చెందిన పదాలు రాకుండా జాగ్రత్త పడతారు. ఈ క్రమంలో ఎలాగైతే ఇతర భాషా పదాలు రాకుండా తమని తాము నియంత్రించుకొంటారో, అలాగే భావోద్వేగాల విషయం లోనూ ప్రవర్తిస్తారని పలు అధ్యయనాల్లో తేలింది. అలాగే వీరిలో ఏకాగ్రత కూడా ఎక్కువగా ఉంటుందట. ఎలాంటి కష్టమైన పనైనా సరే పూర్తి దృష్టి దాని పైనే పెట్టగలరట. అంతేకాదు, తాము అనుకొన్న దాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో ఉండడం బహు భాషా ప్రావీణ్యం ఉన్న చిన్నారుల నైజం. పైగా తాము చేసే పని వినూత్నంగా ఉండాలనీ అనుకుంటారట.

# వ్యాధులు నశింపజేసే కర్కటేశ్వర ఆలయం విశిష్టత- ఒక్కసారి ఈ క్షేత్రాన్ని దర్శిస్తే ఆయురారోగ్యాలు మీ సొంతం!



తమిళనాడులోని కుంభకోణం ఆలయాల నగరంగా విరాజిల్లుతోంది. ఒకటి కాదు, రెండు కాదు, ఏకంగా 2000 ఆలయాలు ఒక్క కుంభకోణంలోనే వెలసి ఉన్నాయంటే ఈ నగరం ఎంత విశిష్టమైనదో తెలుస్తోంది. సాధారణంగా శివాలయం లేని ఊరు ఉండదంటారు. కానీ కుంభకోణంలో ప్రతి వీధిలో ఒక శివాలయం దర్శనమివ్వడం విశేషం. అలాంటి కుంభకోణంలో వెలసిన అతి ప్రాచీనమైన ఒక శివాలయం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

### వ్యాధులు నశింపజేసే కర్కటేశ్వరుడు

ఆలయాల క్షేత్రంగా విరాజిల్లుతున్న కుంభకోణంకు సమీపంలో పవిత్ర కావేరి నదీతీరంలో పచ్చటి పంట పొలాల మధ్యలో తిరుందుదేవన్గుడి ఆలయంలో పరమేశ్వరుడు కర్కటేశ్వరుడిగా వెలసి భక్తుల పాలిట ఆరోగ్య ప్రదాతగా విరాజిల్లుతున్నాడు. నందు కోవిల్?గా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రంలో శివునికి అభిషేకం చేసిన నువ్వుల నూనెను ప్రసాదంగా ఇస్తారు. ఈ నూనెను సేవిస్తే దీర్ఘకాలిక రోగాలు సైతం నయమవుతాయని విశ్వాసం. ఇంతటి మహిమాన్వితమైన ఈ క్షేత్ర స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

### స్థల పురాణం

పూర్వం దుర్వాస మహర్షి శివ పూజ చేస్తుండగా చూసిన ఓ గంధర్వుడు మహర్షిని చూసి 'మీ నడక పీత నడకలా ఉందని' వేళాకోళం చేశాడు. దానితో అసలే కోపిష్టి అయిన దుర్వాస మహర్షి 'పీతగానే పడి ఉండమని' శపించాడు. దాంతో గంధర్వుడు పశ్చాత్తాపం చెంది మహర్షిని శరణువేడి శాపోపశమనం చెప్పమని ప్రార్ధించాడు. అప్పుడు దుర్వాస మహర్షి గంధర్వునితో 'దీక్షగా శివుని ఆరాధిస్తే పీత రూపం తొలగుతుందని' శాపోపశమనం గురించి చెప్పాడు. ఆనాటి నుంచి గంధర్వుడు పీత రూపంలో శివుణ్ణి ఆరాధించసాగాడు.

### ఇంద్రుని శివ పూజ

ఒకసారి దేవేంద్రుడు 1008 కమలాలతో శివుని పూజించాలని సంకల్పిస్తాడు. ఆ విధంగా ఇంద్రుడు ప్రతిరోజూ 1008 కమలాలతో శివుని పూజించసాగాడు. ఒకరోజు ఇంద్రుడు తెచ్చిన 1008 కమలాల్లో ఒకటి తగ్గుతుంది. ఇలా ఎందుకు జరిగిందని ఇంద్రుడు ఆశ్చర్యపోయి పరిసరాలు గమనించగా పీత ఒక కమలాన్ని శివునికి సమర్పించడాన్ని చూశాడు. అంతే ఇంద్రుడు తన ఆయుధంతో ఆగ్రహంతో పీతపై దాడి చేయబోగా, అది వెళ్లి శివలింగంపై ఉన్న రంధ్రంలో దాక్కుంది. దాంతో ఇంద్రుని ం శివలింగానికి బలంగా తగిలి గాటు పడుతుంది.

### శివుని క్షమాపణ కోరిన ఇంద్రుడు

తన ఆయుధంతో శివలింగానికి దెబ్బ తగలడంతో ఇంద్రుడు విచారించి శివుని క్షమించమని ప్రార్ధిస్తాడు. అంతట భక్తవత్సలుడైన శివుడు ప్రత్యక్షమై దేవేంద్రుడిని అనుగ్రహించడంతో పాటు శివలింగంలో దాగిఉన్న పీతకు కూడా పూర్వపు గంధర్వ రూపాన్ని అనుగ్రహిస్తాడు. పీత అంటే కర్కటానికి శాపవిమోచనం కలిగించాడు కాబట్టి ఇక్కడ శివుడు కర్కటేశ్వరుడుగా పూజలం దుకుంటున్నాడు. ఆనాడు శివలింగంపై ఏర్పడిన గాటు, పీత దాక్కున్న శివలింగంపై రంధ్రాన్ని ఈనాటికీ దర్శించవచ్చు.

### చోళరాజును కరుణించిన కర్కటేశ్వరుడు

ఒకానొక సమయంలో ఈ ప్రాంతాన్ని పరిపాలించిన చోళరాజు అంతుచిక్కని వ్యాధితో బాధపడుతుండేవాడు. రాజ వైద్యులు ఎంత ప్రయత్నించినా రాజు వ్యాధి నయం కాలేదు. అప్పుడు చోళరాజు పరమేశ్వరునికి మొరపెట్టుకోగా శివపార్వతులు మానవ రూపంలో వచ్చి రాజుకు మహిమగల విభూతిని అనుగ్రహిస్తారు. ఆ విభూతి ధరించిన వెంటనే రాజు పరిపూర్ణ ఆరోగ్యవంతుడవుతాడు. రాజు ఆరోగ్యవంతుడు అయిన తక్షణమే శివపార్వతులు అదృశ్యమవుతారు. తరువాత రాజు వారి కోసం ఎంత వెతికించినా దొరకలేదు. వారి జాడ కోసం ఆవేదనతో చింతిస్తున్న చోళరాజుకు 'నీ భక్తికి మెచ్చి నీ జబ్బును నయం చేసాం. పీత నన్ను పూజించిన చోట శివాలయాన్ని నిర్మించు! నన్ను నమ్మి కొలిచిన భక్తుల రోగాలను హరించి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాను' అనే శివ వాణి వినిపించింది.

### తిరుందుదేవన్గుడి ఆలయం ఇలా ఏర్పడింది?

ఈ విధంగా వినిపించిన శివవాణిని విన్న చోళరాజు సంతోషంతో శివుడు చెప్పినట్లే పీత శివుని పూజించిన చోట గొప్ప శివాలయాన్ని నిర్మించాడు. ఆ క్షేత్రమే తిరుందుదేవన్గుడి ఆలయం. ఈ క్షేత్రాన్ని దర్శించి అక్కడ ప్రసాదంగా లభించే శివుని అభిషేకించిన నువ్వుల నూనెను స్వీకరిస్తే చికిత్సకు లొంగని మొండి వ్యాధులు సైతం నయమవుతాయని విశ్వాసం. పీత పూజించిన క్షేత్రం కాబట్టి ఈ క్షేత్రంలో శివుణ్ణి కర్కటేశ్వరుడు అంటారు.ఎలా చేరుకోవాలి?
తిరుందుదేవన్గుడి ఆలయం ఇలా ఏర్పడింది?
ఈ విధంగా వినిపించిన శివవాణిని విన్న చోళరాజు సంతోషంతో శివుడు చెప్పినట్లే పీత శివుని పూజించిన చోట గొప్ప శివాలయాన్ని నిర్మించాడు. ఆ క్షేత్రమే తిరుందుదేవన్గుడి ఆలయం. ఈ క్షేత్రాన్ని దర్శించి అక్కడ ప్రసాదంగా లభించే శివుని అభిషేకించిన నువ్వుల నూనెను స్వీకరిస్తే చికిత్సకు లొంగని మొండి వ్యాధులు సైతం నయమవుతాయని విశ్వాసం. పీత పూజించిన క్షేత్రం కాబట్టి ఈ క్షేత్రంలో శివుణ్ణి కర్కటేశ్వరుడు అంటారు.

### ఆలయ విశేషాలు

గర్భాలయంలో శివుడు కర్కటేశ్వరుడిగా పూజలందుకుంటుండగా అమ్మవారు ఇక్కడ అపూర్వ నాయకి అమ్మన్ గా కొలువై ఉన్నారు.

### ఈ రాశి వారికి దోషాలు తొలగించే క్షేత్రం

పునర్వసు, పుష్యమి, ఆశ్లేష నక్షత్రాల్లో జన్మించిన కర్కాటక రాశి వారికి ఈ క్షేత్రం ఆరోగ్యప్రదాయినిగా, పాప పరిహార క్షేత్రంగా భాసిల్లుతోంది.తమిళనాడులోని కుంభకోణం నుంచి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ తిరుందుదేవన్గుడి ఆలయానికి చేరుకోవడానికి దేశం నలుమూలల నుంచి రైలు, బస్సు సౌకర్యాలున్నాయి. ఒక్క కర్కాటక రాశి వారిని మాత్రమే కాదు అనారోగ్యంతో ఈ క్షేత్రానికి వచ్చిన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతోనే తిరిగి వెళ్తారని ఆలయ అర్చకులు చెబుతారు. ఇంతటి మహిమాన్విత క్షేత్రాన్ని మనం కూడా దర్శించి ఆయురారోగ్యాలు పొందుదాం.
ఓం నమః శివాయ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చునే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఈ మొక్కలతో ఇల్లు చల్లగా ఉంటుందట - మీరూ ఇలా ట్రై చేసి చూడండి!

ఇప్పుడు బయట ఎండ మండిపోతోంది. ఇంట్లోనూ ఉక్కపోత తప్పట్లేదు. దీన్ని నుంచి ఉపశమనం పొందడానికి ఏసీలను తెగ వాడేస్తున్నాం. అలా వాడటం అనేక ఆరోగ్య సమస్యలకు కారణం కావొచ్చంటున్నారు నిపుణులు. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే కొన్ని రకాల మొక్కల్ని పెంచుకుంటే గాలి శుద్ధి, ఆహ్లాదకర వాతావరణంతో పాటు చల్లగా కూడా ఉంటుందని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఎలాంటి పెంచుకుంటే మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం!కలబంద : ఎండా కాలంలో ఇంట్లో కలబంద మొక్కల పెంపకం ప్రయోజనకరంగా ఉంటుంది. కేశ సంరక్షణకు, చర్మ సౌందర్యానికి ఉపయోగపడే కలబంద. గది ఉష్ణోగ్రతలను క్రమబద్ధీకరించడంలోనూ ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.వెదురు పామ్ : ఈ మొక్కలు కాంతి తక్కువ ఉన్న పరిస్థితుల్లోనూ పెరుగుతాయి. కాలుష్యాన్ని తొలగించి గాలి తాజాగా, చల్లగా ఉండేలా చేస్తాయి.మీ ఇంట్లో ఇద్దరు పిల్లలున్నారా? - మీరు ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే!బేబీ రబ్బర్ : ఇంట్లో పెంచుకునే అందమైన మొక్కల్లో బేబీ రబ్బర్ ఒకటి. ఈ మొక్కలు గాలిలో టాక్సిన్లు తొలగించి, నాణ్యతను మెరుగుపరిచి వాతావరణాన్ని చల్లగా ఉంచుతాయి. చిన్నగా ఉంటుంది. కాబట్టి, దీన్ని ఇంట్లో ఎక్కడైనా సులభంగా పెంచుకోవచ్చు. రోజూ నీరు పోయాల్సిన అవసరం లేదు. 2010లో టెక్సాస్ ఎ అండ్ ఎం యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం, బేబీ రబ్బరు మొక్కలు



కార్బన్?డయాక్సైడ్ స్థాయిలను తగ్గించడంలో, ఇంట్లో గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి.ఇంట్లో ఉండే పచ్చని మొక్కలను చూడడం వల్ల కంటికి ప్రశాంతత కలిగి మనసు ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. ఈ మొక్కల్ని వారంలో నాలుగు రోజులు ఇంట్లో, రెండు రోజులు ఆరు బయట పెడితే ఎక్కువ కాలం ఉంటాయి. - ఎం. శ్రీధర్, ఉద్యాన శాఖ, అసిస్టెంట్ డైరెక్టర్
ఫైకస్ : దీన్ని చిన్నపాటి కుండీ లేదా తొట్టెలో ఇంట్లోనే పెంచుకోవచ్చు. ఈ మొక్క గాలిని శు ద్ధి చేస్తుంది. ఫార్మాల్డి హైడ్, బెంజీన్, ట్రైక్లోరో ఎథిలీన్ వంటి గాలిలోని కాలుష్యాలను తొలగించడంతో పాటు వేడిని తగ్గించడంలో సాయపడుతుంది.లెమన్?గ్రాస్ : ఆక్సిజన్?తో పాటు యాంటీ ఆక్సిడెంట్లకు గొప్పగా పని చేస్తాయి. ఇవి గాలిని శుద్ధిచేసి పరిసరాలు తాజాగా ఉండేందుకు తోడ్పడతాయి.
ఫెర్న్ : ఎండాకాలంలో ఇంటిని చల్లగా ఉంచగల మొక్క ఇది. నిండా ఆకులతో కనువిందు చేసే ఫెర్న్ గాలిలో తేమను నిలిపే గుణం కలిగి ఉంటుంది. గాలిలోని కార్బన్?డయాక్సైడ్?ను గ్రహించి ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది. ఇంట్లో గాలి నాణ్యతను వె ం ర ు గ ు ప ర చ డ ం లో న ూ సహాయపడుతుంది.స్నేక్ ప్లాంట్ : ఈ మొక్కలు ఫార్మాల్డిహైడ్, బెంజీన్ వంటి టాక్సిన్లను తొలగించడంతో ఇంట్లో గాలి శుభ్రపడుతుంది. ఇది రాత్రిపూట ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.స్పైడర్ ప్లాంట్ : గాలిలో ఉండే కార్బన్?డయాక్సైడ్, ఫార్మాల్డి హైడ్?లను తొలగించడంలో స్పైడర్ ప్లాంట్?లు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇవి గాలిలో తేమను జోడించి ఇల్లంతా చల్లగా ఉండేలా చేస్తాయట.తులసి : తులసి ఇంట్లోని కార్బన్?డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికరమైన కాలుష్య కారకాలను గ్రహించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది రోజులో సుమారు 20 గంటల వరకు ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.

# సాయి సుదర్శన్‌కే ఆరెంజ్ క్యాప్ కిరీటం.. ఐపీఎల్‌లో క్లాసెన్ ఒక్కడే సింగిల్ సింహం!

ఐపీఎల్ 2026లో ప్రస్తుతానికి ఆరెంజ్ క్యాప్ కిరీటాన్ని సాయి సుదర్శన్ సొంతం చేసుకున్నాడు. ఈ సీజన్‌లో 14 ఇన్నింగ్స్‌లు ఆడిన సాయి సుదర్శన్ 638 పరుగులతో టాప్ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో శుభ్‌మన్ గిల్, మూడో స్థానంలో హెన్రిచ్ క్లాసెన్ ఉన్నాడు. నాలుగు, ఐదులో కేఎల్ రాహుల్, వైభవ్ సూర్యవంశీ కొనసాగుతున్నారు. రన్ మెషీన్ విరాట్ కోహ్లి 557 పరుగులతో తొమ్మిదో స్థానంలో ఉండగా.. ఇషాన్ కిషన్ 569, అభిషేక్ శర్మ 563 పరుగులు చేశారు.

ఐపీఎల్ 2026 లీగ్ మ్యాచ్‌లు ముగిశాయి. ఇక మిగిలింది ప్లే ఆఫ్స్ సమరమే. ప్రతీ జట్టూ 14 మ్యాచ్‌లు ఆడిన ఈ లీగ్ స్టేజ్‌లో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు దుమ్మురేపారు. ఓపెనర్లు ఇద్దరూ ఆరెంజ్ క్యాప్ లిస్ట్‌లో టాప్ ప్లేస్‌లో నిలవడం విశేషం. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నుంచి ఒక్క ప్లేయర్ కూడా టాప్ 5లో లేరు. టాప్ 5లో ఉన్న అందరు ప్లేయర్లు ఓపెనర్లే కాగా.. ఒక్క హెన్రిచ్ క్లాసెన్ మాత్రమే మిడిలార్డర్ ప్లేయర్ కావడం విశేషం.ఐపీఎల్‌లో ఆరెంజ్ క్యాప్ సాధారణంగా ఓపెనర్లకే సొంతమవుతుంది. ప్రతి ఏడాది ఆరెంజ్ క్యాప్ హోల్డర్లను గమనిస్తే ఓపెనర్లే ఉంటారు. ఎందుకంటే 20 ఓవర్ల మ్యాచ్.. ఓపెనర్లే



ఎక్కువ స్కోర్ చేసే అవకాశం ఉండటమే ఇందుకు కారణం. ఓపెనర్ లేదంటే ఫస్ట్ డౌన్ బ్యాటర్. కానీ రెండో డౌన్‌లో దిగే హెన్రిచ్ క్లాసెన్ ఓపెనర్లకు దీటుగా ఆడటం విశేషం.లీగ్ మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ సాయి సుదర్శన్ నిలిచాడు. సాయి సుదర్శన్ 14 మ్యాచ్‌లలో 638 పరుగులు చేసి టాప్ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. సాయి ఈ సీజన్‌లో ఒక సెంచరీతో పాటు ఏడు హాఫ్ సెంచరీలు కూడా నమోదు చేశాడు. 157.92 స్ట్రయిక్ రేట్, 54.21 యావరేజ్‌తో 638 పరుగులు చేశాడు.రెండో స్థానంలో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్, ఓపెనర్ శుభ్‌మన్ ఉన్నాడు. గిల్ 14 ఇన్నింగ్స్‌లలో 616 పరుగులు చేశాడు. గతేడాది కూడా 650 పరుగులు చేసిన గిల్ ఈ సంవత్సరం కూడా 600కు పైగా పరుగులు చేయడం విశేషం. గిల్ ఆరు హాఫ్ సెంచరీలతో 47.38 యావరేజ్, 161.68 స్ట్రయిక్ రేట్ నమోదు చేశాడు.మూడో స్థానం సన్‌రైజర్స్ హైదరాబాద్ డేంజరస్ ప్లేయర్ హెన్రిచ్ క్లాసెన్ ఉన్నాడు. ఈ ఏడాది క్లాసెన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఒక మిడిలార్డర్ ప్లేయర్ 600కు పైగా పరుగులు చేయడం ఇదే తొలిసారి. 14 ఇన్నింగ్స్‌లలో 50.50 యావరేజ్, 159.47 స్ట్రయిక్ రేట్‌తో 606 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో క్లాసెన్ హైయెస్ట్ స్కోర్ 69 పరుగులు మాత్రమే.. ఓవరాల్‌గా ఆరు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు.నాలుగో స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ కేఎల్ రాహుల్ 14 ఇన్నింగ్స్‌లలో 593 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో 152 హైయెస్ట్‌తో టాప్‌లో నిలిచాడు. ఒక సెంచరీతో పాటు ఐదు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. ఐదో స్థానంలో రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఉన్నాడు. 14 ఇన్నింగ్స్‌లలో 103 హైయెస్ట్‌తో 583 పరుగులు చేశాడు. ఒక సెంచరీతో పాటు మూడు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. టాప్ టెన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ వరుసగా ఆరు, ఏడు స్థానాల్లో నిలవగా.. విరాట్ కోహ్లి 557 స్కోర్‌తో తొమ్మిదో స్థానంలో ఉన్నాడు.

# 2026 లీగ్ మ్యాచ్‌లు సమాప్తం.. ఏ జట్టు ఏ ప్లేస్‌తో సీజన్‌ను ముగించిందో చూద్దామా!

ఐపీఎల్ 2026 లీగ్ మ్యాచ్‌లు ముగిశాయి. మార్చి 28న తొలి మ్యాచ్ మొదలవ్వగా.. మే 24తో లీగ్ స్టేజ్ ముగిసింది. ఇందులో ఆఖరి రోజునే ప్లే ఆఫ్స్‌కు చేరుకునే నాలుగో జట్టు ఖరారు కావడం విశేషం. పాయింట్ల పట్టికలో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు చేరుకోగా.. మిగతా ఆరు జట్లు సీజన్ నుంచి ఎలిమినేట్ అయ్యాయి. మే 26 నుంచి ప్లే ఆఫ్స్ మొదలవ్వనుండగా.. మే 31న ఫైనల్ జరగనుంది.మార్చి 28న అట్టహాసంగా ప్రారంభమైన ఐపీఎల్ 2026 ఇప్పుడు ఓ ఘట్టానికి చేరుకుంది. ఎంతో రసవత్తరంగా సాగిన ఈ లీగ్ స్టేజ్‌లో ఆఖరి రోజు వరకూ ప్లే ఆఫ్స్ బెర్త్ సస్పెన్స్‌గానే మిగిలింది. మొత్తానికి రాజస్థాన్ రాయల్స్ విజయంతో పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్‌ని ఇంటికి పంపించి, ఆ జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరుకుంది. దాదాపు రెండు నెలల పాటు సాగిన ఈ సమరంలో ఎక్కువ అంచనాలు పెట్టుకున్న జట్లు పాయింట్స్ టేబుల్ అట్టడుగున నిలిచాయి.ఐపీఎల్ 2026 లీగ్ మ్యాచ్‌లు ముగిశాయి. పాయింట్ల పట్టిక ప్రకారం మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు ప్లే



ఆఫ్స్‌కు చేరుకోగా.. మిగతా జట్లు ఇంటిదారి పట్టాయి. మొత్తం పది జట్లు ఆడిన ఈ మెగా ఈవెంట్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లు ప్లే ఆఫ్స్‌కు చేరుకున్నాయి.ాయింట్ల పట్టికలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టాప్ ప్లేస్‌లో నిలవగా.. లక్నో సూపర్ జెయింట్స్ అట్టడుగు స్థానంతో సీజన్‌ను ముగించింది. సీజన్ ఆరంభంలో వరుస పరాజయాలను చవిచూసిన చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ అనూహ్య విజయాలతో పై స్థానాలకు ఎగబాకగా.. తొలి ఏడు మ్యాచ్‌లలో ఓటమే ఎరుగని పంజాబ్, వరుసగా ఆరు మ్యాచ్‌లు ఓడి ఏకంగా ఐపీఎల్ 2026 నుంచే ఎలిమినేట్ కావడం సీజన్‌లోనే బిగ్ ట్విస్ట్ అని చెప్పొచ్చు.

ఐపీఎల్ పాయింట్ల పట్టికను ఒకసారి పరిశీలిస్తే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మొదటి స్థానంలో నిలవగా, గుజరాత్ టైటాన్స్ రెండు, సన్‌రైజర్స్ హైదరాబాద్ మూడో స్థానంలో ఉంది. అయితే, ఈ మూడు జట్లు 18 పాయింట్లతో ఉన్నప్పటికీ నెట్ రన్‌రేట్ ఆధారంగా ఆర్సీబీ టాప్‌లో నిలిచింది. ఈ మూడు జట్లు 14 మ్యాచ్‌లలో 9 విజయాలు సాధించాయి. ఇక నాలుగో స్థానంలో ఉన్న రాజస్థాన్ రాయల్స్ 8 విజయాలతో 16 పాయింట్లు సాధించింది.

పంజాబ్ కింగ్స్ 15 పాయింట్లతో ఐదో స్థానంలో, ఢిల్లీ క్యాపిటల్స్ 14 పాయింట్లతో ఆరు, కోల్‌కతా నైట్ రైడర్స్ 13 పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచాయి. చెన్నై సూపర్ కింగ్స్ 12 పాయింట్లతో ఎనిమిదో స్థానంలో సీజన్‌ను ముగించింది. ఈ సీజన్ నుంచి ముందుగా ఎలిమినేట్ అయిన ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు చెరి 8 పాయింట్లతో తొమ్మిది, పదో స్థానానికి పరిమితమయ్యాయి. లీగ్ మ్యాచ్‌లు ముగియడంతో మే 26 నుంచి ప్లే ఆఫ్స్, మే 31న ఫైనల్స్ జరగనుంది.

# కోహ్లితో షేక్ హ్యాండ్ వివాదం.. ట్రావిస్ హెడ్ భార్యకి వేధింపులు, తీవ్ర భావోద్వేగం!

ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ అనంతరం విరాట్ కోహ్లి – ట్రావిస్ హెడ్ మధ్య హీటెడ్ మూమెంట్ నెలకొంది. సన్‌రైజర్స్ బౌలింగ్ సమయంలో ట్రావిస్ హెడ్‌ను రెచ్చగొట్టిన విరాట్ కోహ్లి, మ్యాచ్ అనంతరం కనీసం షేక్ హ్యాండ్ కూడా ఇవ్వకుండా వెళ్లిపోయాడు. అయితే, మ్యాచ్ తర్వాత ట్రావిస్ హెడ్ టార్గెట్‌గా సోషల్ మీడియాలో పోస్టులు చేశారు. ట్రావిస్ హెడ్ భార్యకు సోషల్ మీడియాలో వేధింపులు ఎక్కువవ్వడంతో.. ఆమె తీవ్ర భావోద్వేగానికి గురైంది.

ఐపీఎల్ 2026లో భాగంగా మే 22న ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లో విరాట్ కోహ్లి – ట్రావిస్ హెడ్ మధ్య హీటెడ్ మూమెంట్ నెలకొంది. ఇద్దరి మధ్య నెలకొన్న ఉద్రిక్తత తర్వాత ఆస్ట్రేలియా క్రికెటర్ ట్రావిస్ హెడ్ భార్య జెస్సికా సోషల్ మీడియాలో వేధింపులు ఎదుర్కొంటున్నట్లు భావోద్వేగానికి గురైంది.

విరాట్ కోహ్లి – ట్రావిస్ హెడ్ మధ్య గ్రౌండ్‌లో చిన్నపాటి హీటెడ్ మూమెంట్ నెలకొంది. మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా అది కంటిన్యూ



కావడం, విరాట్ కోహ్లి హెడ్‌తో షేక్ హ్యాండ్ చేయకుండా వెళ్లడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే, ఆ ఉద్రిక్తత నెలకొన్న తర్వాత సోషల్ మీడియాలో తనపై ట్రోలింగ్, వేధింపులు పెరిగిపోయాయని జెస్సికా హెడ్ తెలిపింది. ఎదురవుతున్న పరిస్థితులతో తనకు, తన కుటుంబానికి మానసిక వేదన కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేసింది.

ఐసీసీ వన్డే వరల్డ్ కప్ 2023 ఫైనల్ తర్వాత తాను ఎదుర్కొన్న పరిస్థితులు మళ్లీ గుర్తొస్తున్నాయని జెస్సికా పేర్కొంది. అహ్మదాబాద్‌లో జరిగిన ఆ ఫైనల్‌లో ట్రావిస్ హెడ్ 137 పరుగులతో స్పెషల్ ఇన్నింగ్స్ ఆడి టీమిండియా ఓటమికి కారణమయ్యాడు. ఆ సమయంలో కూడా తమ కుటుంబం ఇలాంటి సోషల్ మీడియా వేధింపులు ఎదుర్కొందని చెప్పింది.జెస్సికా భావోద్వేగం"వరల్డ్‌కప్ తర్వాత ఎదుర్కొన్న వేధింపులు మళ్లీ వచ్చాయని అనిపిస్తోంది. ఉదయం లేవగానే సోషల్ మీడియా అంతా అసభ్యకర పదజాలంతో నిండిపోయింది. మేము బాగానే ఉన్నాం. కానీ మా స్నేహితులు, కుటుంబ సభ్యులపై కూడా దాడులు చేస్తున్నారు.ప్రస్తుతం అన్ని క్రీడల్లో మెంటల్ హెల్త్ అనేది చాలా ముఖ్యం. ఒకరితో మరొకరు ప్రవర్తించే విధానం చాలా అవసరం. ఆటలో భావోద్వేగాలు సహజం. కానీ ఆటగాళ్ల వెనుక ఓ కుటుంబం ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఒకరినొకరు సపోర్ట్ చేసుకునే విధానం రావాలి అని కోరుకుంటున్నాను" అంటూ జెస్సికా ఆస్ట్రేలియా మీడియా సంస్థ ది అడ్వర్టైజర్‌తో చెప్పింది.కోహ్లి – హెడ్ మధ్య ఏం జరిగింది?ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో శివాంగ్ కుమార్ వేసిన ఓవర్‌లో వెంకటేశ్ అయ్యర్ వరుస బౌండరీలు బాదాడు. ఆ వెంటనే విరాట్ కోహ్లి మిడిల్‌లో ఉన్న ట్రావిస్ హెడ్ వైపు చూసి నువ్వొచ్చి బౌలింగ్ చేయి అన్నాడు. కోహ్లి ఎంత రెచ్చగొట్టినా హెడ్ సైలెంట్‌గానే ఉన్నాడు.

# రాజస్థాన్ రాయల్స్ సేవియర్ జోఫ్రా ఆర్చర్.. బ్యాటింగ్, బౌలింగ్‌తో ప్లే ఆఫ్స్‌లో కూర్చోబెట్టిన పేసర్

డూ ఆర్ డై మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై రాజస్థాన్ రాయల్స్ విజయం సాధించింది. అయితే, ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల?? విజయం సాధించి ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టడానికి కీ రోల్ పోషించింది మాత్రం జోఫ్రా ఆర్చరే. బ్యాటింగ్‌లో రాజస్థాన్ రాయల్స్ కుప్పకూలినప్పుడు ఆఖర్లో 15 బంతుల్లో 32 పరుగులు చేసి జట్టు స్కోర్ 200 దాటేలా చేసిన ఆర్చర్.. బౌలింగ్‌లో కూడా మూడు వికెట్లు పడగొట్టి రాజస్థాన్‌కు విజయాన్ని అందించాడు.ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్‌లోకి రాజస్థాన్ రాయల్స్ అంత ఈజీగా రాలేదు. డూ ఆర్ డై మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఒకానొక దశలో ఆధిపత్యం ప్రదర్శించి. తొలుత రాజస్థాన్ బ్యాటింగ్ సమయంలో.. ఆ తర్వాత బౌలింగ్ సమయంలో కూడా ముంబై మ్యాచ్‌ని తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నం చేసింది. ఆ రెండు సందర్భాల్లో జోఫ్రా ఆర్చర్ సేవియర్‌గా నిలబడి జట్టును ప్లే ఆఫ్స్‌కు తీసుకెళ్లాడు.

ముంబై వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్‌కి




దిగిన రాజస్థాన్ రాయల్స్ ఆరంభంలోనే ఓపెనర్లు ఇద్దర్నీ కోల్పోయింది. రాజస్థాన్ వెన్నెముక అయిన వైభవ్ సూర్యవంశీ కేవలం ఆరు బంతుల్లో నాలుగు పరుగులు మాత్రమే చేసి అవుటవ్వడంతో.. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ భారీ స్కోర్ చేయలేదని అందరూ అనుకున్నారు.రియాన్ పరాగ్, దాసున్ శనక, ధృవ్ జురేల్ ఇలా మిడిలార్డర్ కూడా విఫలమవ్వడంతో 180లోపే రాజస్థాన్ చేతులెత్తేస్తుంది అని అభిప్రాయపడ్డారు. కానీ.. రాజస్థాన్ జోఫ్రా ఆర్చర్‌ను ముందు పంపి సక్సెస్ అయింది. శుభమ్ దూబే, రవీంద్ర జడేజా ఉన్నప్పటికీ ఆర్చర్‌ను ఏడో స్థానంలో బ్యాటింగ్‌కి పంపారు. స్కోర్ బాగా తగ్గిపోతుందనుకున్న సమయంలో ఆర్చర్ వరుస సిక్సర్లతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. 15 బంతులు ఆడిన ఆర్చర్ ఒక ఫోర్, మూడు సిక్సర్లతో 32 పరుగులు చేసి అవుటయ్యాడు. ఆర్చర్ మెయింటేన్ చేసిన రన్‌రేట్‌ను రవీంద్ర జడేజా, బర్గర్ ముందుకు తీసుకెళ్లడంతో రాజస్థాన్ రాయల్స్ 205/8 పరుగులు చేయగలిగింది.

ఇక రాజస్థాన్ బౌలింగ్ సమయంలో రోహిత్ శర్మ, నమన్ ధీర్ వికెట్లు తీసి జోఫ్రా ఆర్చర్ మంచి ఆరంభాన్ని ఇచ్చాడు. జోఫ్రా ఇచ్చిన ఆరంభంతో రాజస్థాన్ పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు పడగొట్టింది. అయితే మిడిల్ ఓవర్లలో సూర్యకుమార్ యాదవ్ – విల్ జాక్స్ రాణించడంతో ముంబై మళ్లీ పుంజుకుంది. హార్దిక్ వచ్చిన తర్వాత రాజస్థాన్ విజయావకాశాలు దెబ్బతిన్నాయి. డెత్ ఓవర్లలో మళ్లీ బౌలింగ్‌కి వచ్చిన ఆర్చర్ హార్దిక్ వికెట్ తీసుకుని మ్యాచ్‌ని మలుపు తిప్పాడు. దాంతో ముంబై ఓడిపోయింది. నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసిన ఆర్చర్ కేవలం 17 పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీసుకున్నాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణించి రాజస్థాన్‌ను ప్లే ఆఫ్స్‌లో నిలిపిన ఆర్చర్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# డేవిడ్ వార్నర్‌ని బ్లాక్ చేసిన సన్‌రైజర్స్.. ఆరెంజ్ ఆర్మీ ఫ్యాన్స్ ఫుల్ ఫైర్!

ఆస్ట్రేలియా లెజెండ్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మాజీ కెప్టెన్ డేవిడ్ వార్నర్ – సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ మధ్య వార్ ఇంకా కొనసాగుతున్నట్టుంది. అయితే, వార్నర్ సన్‌రైజర్స్‌కి ఎంత దగ్గరవుదామని అనుకుంటున్నా మేనేజ్‌మెంట్ మాత్రం దూరం చేస్తూనే ఉంది. తాజాగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ సోషల్ మీడియా అకౌంట్ల నుంచి డేవిడ్ వార్నర్‌ను బ్లాక్ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. డేవిడ్ వార్నర్ ఆరెంజ్ ఆర్మీకి ఐపీఎల్ ట్రోఫీ అందిస్తే, మేనేజ్‌మెంట్ ఇలా ట్రీట్ చేయడం కరెక్ట్ కాదంటూ ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు.సన్‌రైజర్స్ హైదరాబాద్ మాజీ కెప్టెన్, ఆరెంజ్ ఆర్మీకి ఐపీఎల్ ట్రోఫీ అందించిన గ్రేట్ లెజెండ్ డేవిడ్ వార్నర్ ని ఎస్ఆర్‌హెచ్ సోషల్ మీడియాలో బ్లాక్ చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ నుంచి బయటకు వచ్చినప్పటికీ డేవిడ్ వార్నర్ ఆ జట్టుకు సపోర్ట్ చేస్తూనే ఉన్నాడు. తాజాగా, ఇటీవల కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ ట్రోఫీ నెగ్గాలంటే ఎవరు ఎలా ఆడాలో చెబుతూ ఒక పోస్ట్ కూడా చేశాడు. అయితే, సడెన్‌గా సన్‌రైజర్స్ హైదరాబాద్ తనను బ్లాక్ చేసిందంటూ డేవిడ్




వార్నర్ చేసిన పోస్ట్ ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది.

తనను సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్లాక్ చేసిన స్క్రీన్ షాట్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దాంతో ఫ్యాన్స్ చిర్రెత్తిపోయారు. ఆరెంజ్ ఆర్మీకి ట్రోఫీ తీసుకొచ్చిన కెప్టెన్‌ను ఇలా ట్రీట్ చేయడం ఏంటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకొందరు అయితే సన్‌రైజర్స్ అధికారిక అకౌంట్‌ను ట్యాగ్ చేస్తూ ప్లీజ్ డేవిడ్ వార్నర్‌ని అన్ బ్లాక్ చేయండి అని రిక్వెస్ట్ కూడా చేశారు. అయితే, ఆశ్చర్యకరంగా ఆ పోస్టు కింద వాళ్లు నన్ను అన్ బ్లాక్ చేయరు అంటూ డేవిడ్ వార్నరే రిప్లయ్ ఇచ్చాడు.

డేవిడ్ వార్నర్ ఐపీఎల్ 2024 నుంచి ఐపీఎల్‌లో ఆడటం లేదు. ఆస్ట్రేలియాకు కూడా పూర్తిగా రిటైర్మెంట్ ప్రకటించిన ఈ లెజెండ్ ఇంటర్నేషనల్ టీ 20 లీగ్‌లలో ప్రస్తుతం కనిపిస్తున్నాడు. మొన్నటి వరకు జరిగిన పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో కూడా డేవిడ్ వార్నర్ ఆడటం విశేషం.సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో డేవిడ్ వార్నర్ జర్నీ అంతా ఇంతా కాదు. డేవిడ్ వార్నర్‌కి సన్‌రైజర్స్ ఫ్యాన్స్‌కి చాలా అనుబంధమే ఉంది. సన్‌రైజర్స్ చరిత్రలో డేవిడ్ వార్నర్ క్రియేట్ చేసిన ఇంపాక్ట్ ఇంకెవ్వరూ చేయలేదు. 2014లో సన్‌రైజర్స్‌లో అడుగుపెట్టిన వార్నర్ అతికొద్ది కాలంలోనే జట్టుకు వెన్నుముకగా మారి కెప్టెన్సీ కూడా చేపట్టాడు.డేవిడ్ వార్నర్ కెప్టెన్సీలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ 2016లో తొలి ఐపీఎల్ ట్రోఫీని అందుకుంది. కేవలం బౌలర్లతోనే గెలిచిన రికార్డు కూడా డేవిడ్ వార్నర్‌దే. అదే సమయంలో డేవిడ్ వార్నర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగానూ నిలిచాడు.

డేవిడ్ వార్నర్ 2015, 2017, 2019లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడి ఐపీఎల్ ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకున్నాడు. సన్‌రైజర్స్ తరఫున 95 మ్యాచ్‌లు ఆడిన డేవిడ్ వార్నర్ 49.56 యావరేజ్‌తో మొత్తం 4014 పరుగులు చేశాడు.

# మ్యూచువల్ ఫండ్స్‌లో ప్లాన్.. నెల నెలా చేతికి రూ.1 లక్ష.. 20 ఏళ్ల పాటు వస్తూనే ఉంటాయ్..!

పదవీ విరమణ కోసం సంపాదిస్తున్నప్పుడే ప్లాన్ చేయాలని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. అది కూడా ఇన్‌ఫ్లేషన్ మించి రాబడి వచ్చే పెట్టుబడి మార్గాలను ఎంచుకున్నప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. అందుకు మ్యూచువల్ ఫండ్స్‌లో స్టెప్ అప్ సిప్ ప్లస్ ఎస్‌డబ్ల్యూపీ ప్లాన్ సరైనదిగా చెప్పవచ్చు. ఈ ప్లాన్ ద్వారా 20 ఏళ్ల పాటు నెల నెలా చేతికి రూ.1 లక్ష పెన్షన్ మాదిరిగా అందుతుంది. మరి అది ఎలాగో ఇప్పుడు మనం తెలుసుకుందాం. రిటైర్మెంట్ తర్వాత ఇతరులపై ఆధారపడ కూడదు అనుకుంటే స్థిరమైన రాబడి వచ్చేలా పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుంది. చాలా మంది బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఎంచుకుంటారు. కానీ, పెరుగుతున్న ధరలను మించి రాబడులు రావాలంటే ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ సరైన ఎంపికగా చెప్పవచ్చు. నెలకు రూ.10 వేస స్టెప్ అప్ సిప్ (సిస్టమాటిక్ విత్ డ్రాయల్ ప్లాన్) ఇప్పుడే ప్రారంభించినట్లయితే మీరు రిటైర్మెంట్ తర్వాత 20 ఏళ్ల పాటు నెలకు రు.1.05 లక్షల వరకు





పెన్షన్ మాదిరిగా రాబడి అందుకోవచ్చు. మీ పెట్టుబడిని కొన్నేళ్ల పాటు పెరిగేందుకు అవకాశం ఇస్తే ఇది సాధ్యమవుతుంది. అందుకోసం మీరు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ప్లస్ సిస్టమాటిక్ విత్ డ్రాయల్ ప్లాన్ ఎంచుకోవాల్సి ఉంటుంది. మరి ఇది ఎలా పని చేస్తుందో తెలుసుకుందాం.తొలి 20 ఏళ్లు పెట్టుబడిమీరు ముందుగా 20 సంవత్సరాల పాటు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. నెలకు రూ.10 వేల చొప్పున సిప్ చేస్తే 20 ఏళ్లలో రూ.1.48 కోట్ల కార్పస్ ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. ఆ తర్వాత 20 సంవత్సరాల పాటు మీరు నెలకు రూ.1 లక్ష వరకు విత్ డ్రా చేసుకునే వెసులుబాటు ఏర్పాటు చేసుకోవచ్చు. మీకు 40 ఏళ్ల వయసు ఉన్నప్పుడు మ్యూచువల్ ఫండ్ సిప్‌ను నెలకు రూ.10 వేల చొప్పున ప్రారంభించి ప్రతి ఏటా కొంత మేర పెంచుకుంటూ వెళ్లాలి. మీ శాలరీ పెరిగినప్పుడల్లా స్టెప్ అప్ సిప్ ప్లాన్ అనుసరించాలి. మీరు ఈక్విటీ, హైబ్రిడ్ లేదా డెట్ మ్యూచువల్ ఫండ్లను ఎంచుకోవచ్చు. అయితే మీరు దీర్ఘకాల పెట్టుబడి కోసం చూస్తే ఈక్విటీ ఫండ్స్ బెస్ట్ అని చెప్పవచ్చు. మీరు రూ.10 వేల సిప్ పెట్టుబడిని ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టడం ప్రారంభిస్తే ప్రతి సంవత్సరం 7 శాతం చొప్పున పెంచుకుంటూ వెళ్లాలి. దానిపై మీకు సగటున వార్షిక రాబడి 12 శాతంగా వస్తుందని అంచనా వేయవచ్చు. ఈ లెక్క ప్రకారం చూసుకుంటే 20 ఏళ్లలో మీ కార్పస్ రూ.1.48 కోట్లు అవుతుంది.

తర్వాతి 20 ఏళ్లు రాబడిమీకు 60 ఏళ్ల వయసు వచ్చే వరకు పెట్టుబడి పెట్టిన తర్వాత సిస్టమాటిక్ విత్ ఏర్పాటు చేసుకోవచ్చు.

# మరోసారి స్మార్ట్ ఫోన్ ధరలు పెంచిన దిగ్గజ కంపెనీ.. నేటి నుంచే అమలులోకి.. ఏ ఫోన్ ఎంత పెరిగిందంటే?

స్మార్ట్ ఫోన్ ప్రియులకు వరుసగా ధరల షాక్ తగులుతోంది. భారత్‌లో మంచి మార్కెట్ కలిగి ఉన్న ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ రెడ్‌మీ మరోసారి తమ కస్టమర్లకు షాక్ ఇచ్చింది. స్మార్ట్ ఫోన్ ధరలు పెంచినట్లు తాజాగా ప్రకటించింది. పెంచిన ఫోన్ ధరలు మే 25వ తేదీ నుంచే అమలులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. ఈ క్రమంలో ఏ ఫోన్ ధర ఎంత మేర పెరిగింది, కొత్త ధరలు ఎలా ఉన్నాయో? తెలుసుకుందాం. ప్రస్తుతం ఏ రంగం చూసిన తీవ్ర అనిశ్చితిలో ఉంది. దీంతో కంపెనీలు ధరలు పెంచుతున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో ఇంధన కొరత ఏర్పడడం, డాలర్ విలువ భారీగా పెరగడం వంటి కారణాలు ప్రభావం చూపిస్తున్నాయి. అలాగే మెమోరీ చిప్‌ల కొరత, విడిభాగాల తయారీ ఖర్చులు పెరిగిపోతున్నాయి. ఈ కారణాలతో పలు మొబైల్ తయారీ కంపెనీలు స్మార్ట్ ఫోన్ల ధరలను పెంచేస్తున్నాయి. తాజాగా ప్రముఖ




మొబైల్ తయారీ సంస్థ రెడ్ మీ మరోసారి తమ కస్టమర్లకు షాక్ ఇచ్చింది. మరోసారి ఫోన్ల ధరలను పెంచినట్లు తెలిపింది. మరి ఏ మోడల్ ఫోన్ ధర ఎంత మేర పెరిగింది? కొత్త ధరలు ఎలా ఉన్నాయో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.రెడ్ మీ కంపెనీ మరోసారి స్మార్ట్ ఫోన్ల ధరలను పెంచడంతో కొనుగోలుదారులు అదనంగా చెల్లించాల్సి వస్తుంది. రెడ్ మీ 15 రెడ్ మీ నోట్ 15 ఫోన్ల ధరలను రూ.2 వేల వరకు పెంచుతున్నట్లు రెడ్ మీ కంపెనీ ప్రకటించింది. పెరిగిన ధరలను మే 25వ తేదీ సోమవారం నుంచే అమలులోకి వచ్చినట్లు తెలిపింది. సవరించిన ధరలను పరిశీలిస్తే రెడ్ మీ నోట్ 15 స్మార్ట్ ఫోన్ 8జీబీ ప్లస్ 128 జీబీ వేరియంట్ ధర రూ.2 వేలు పెరిగి రూ. 24,999 నుంచి రూ. 26,999కి చేరింది. ఈ ఏడాది 2026 జనవరిలోనే ఈ ఫోన్ విడుదల చేసింది. అప్పుడు ఈ ఫోన్ ప్రారంభ ధర రూ. 22,999 వద్ద ఉంది. కానీ, ఇప్పుడు రూ.4 వేల వరకు ధర పెరగడం గమనార్హం.

ఇక రెడ్ మీ నోట్ 15 స్మార్ట్ ఫోన్ 8జీబీ ప్లస్ 256 జీబీ వేరియంట్ మొబైల్ ధర రూ. 2 వేలు పెరిగి రూ. 27,999 నుంచి రూ. 29,999 స్థాయికి చేరింది. అలాగే రెడ్ మీ 15 స్మార్ట్ ఫోన్ 6జీబీ ప్లస్ 128 జీబీ వేరియంట్ ధర రూ. 2 వేలు పెరిగి రూ. 18,499 నుంచి రూ. 20,499 స్థాయికి చేరుకుంది. ఇక రెడ్ మీ 15 స్మార్ట్ ఫోన్ 8జీబీ ప్లస్ 128 జీబీ ధర రూ. 20,499 ఎగబాకింది.

# టెన్నిస్‌లో సంచలనం.. ఏడో సీడ్‌కు షాకిచ్చిన భారత సంతతి కుర్రాడు..!

టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో భారత సంతతి కుర్రాడు నిశేష్ బసవారెడ్డి పేరు మార్మోగిపోయింది. ఫ్రెంచ్ ఓపెన్ వైల్డ్ కార్డ్‌తో అడుగుపెట్టిన నిశేష్ అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఏడోసీడ్ టేలర్ ఫ్రిట్జ్(అమెరికా)ను మట్టికరిపించాడు. 148వ ర్యాంకరైన ఈ భారతీయ అమెరికన్ ధాటికి తొలి రౌండ్‌లో ఫ్రిట్జ్ చేతులెత్తేశాడు. ఈ ఏడాది ఆరంభంలో ఆస్ట్రేలియా ఓపెన్‌లో జకోవిచ్‌కు చెమటలు పట్టించిన నిశేష్ ఈసారి మట్టికోర్టులో గెలుపు గర్జన చేశాడు.స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో డేటా సైన్స్, కంప్యూటర్ ఇంజినీరింగ్ చదివిన నిశేష్ బసవారెడ్డి టెన్నిస్‌లోనూ రాణిస్తున్నాడు. ఆస్ట్రేలియా ఓపెన్‌లో ఆకట్టుకున్న ఈ కుర్రాడు రొలాండ్ గరోస్‌లో తొలి విజయంతో వారెవ్వా అనిపించాడు. తనకంటే మెరుగైన ర్యాంకర్ టేలర్ ఫ్రిట్జ్‌పై అద్భుత విజయంతో రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు.తొలి సెట్‌ను 6–7తో



కోల్పోయినా ఒత్తిడికి లోనవ్వని వినేశ్.. రెండో సెట్‌ను 7–5తో గెలుచుకున్నాడు. అదే ఊపులో ప్రత్యర్థికి ఏ అవకాశమివ్వకుండా మూడో సెట్‌ను కైవసం చేసుకొని ఫ్రిట్జ్‌ను ఇంటికి పంపాడు. మ్యాచ్ అనంతరం కోర్టులో మాట్లాడుతూ ఇది కచ్చితంగా నా కెరీర్లో అతిపెద్ద విజయం. అందరికీ ధన్యవాదాలు. మీ అందరి ముందు ఆడడం ఎంతో గొప్పగా అనిపిస్తోంది. ఈరోజు నాకు మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు. మొదటిసారి ఫ్రెంచ్ ఓపెన్‌లో మెయిన్ డ్రా ఆడుతున్నా. మీ అందరి మద్దతు మళ్లీ పేర్కొన్నాడు.

# సమంతకు షాక్ ఇవ్వనున్న విజయ్.. 'మా ఇంటి బంగారం' రిలీజ్‌పై కొత్త టెన్షన్!






టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటిస్తూ నిర్మించిన తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకురాలు నందిని రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. మొదట మేలో విడుదల కావాల్సిన ఈ చిత్రం ఐపీఎల్ ప్రభావంతో వాయిదా పడగా, చివరకు జూన్ 19న విడుదలకు సిద్ధమైంది. సినిమా విడుదల తేదీని ఎంచుకోవడంలో కూడా చిత్ర బృందం ప్రత్యేక వ్యూహం అమలు చేసినట్లు కనిపించింది. జూన్ 4న విడుదల కానున్న 'పెద్ది', జూన్ 26న రానున్న 'లెనిన్' మధ్య గ్యాప్‌ను క్యాష్ చేసుకోవాలని భావించింది. ఈ లెక్కన 'మా ఇంటి బంగారం'కు పెద్దగా పోటీ ఉండదని, సోలో రిలీజ్ ప్రయోజనం లభిస్తుందని టీమ్ ఆశించింది. అయితే ఇప్పుడు ఆ ప్లాన్‌కు ఊహించని మలుపు తిరిగినట్లు తెలుస్తోంది. కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయకుడు' కూడా అదే తేదీకి వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు ఇండస్ట్రీలో హడావుడి సృష్టిస్తున్నాయి. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం విజయ్ రాజకీయాల్లోకి పూర్తిగా అడుగుపెట్టే ముందు నటించిన చివరి సినిమా కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే కొన్ని ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫార్మ్‌లలో జూన్ 19 విడుదల తేదీ కనిపించడంతో ఈ వార్త మరింత బలపడింది. విజయ్‌కు తమిళంతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ భారీ ఫ్యాన్ బేస్ ఉంది. అంతేకాకుండా ఇది ఆయన చివరి సినిమా కావడం వల్ల ఓపెనింగ్స్ భారీ స్థాయిలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఎక్కువగా 'జన నాయకుడు' వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇది సమంత సినిమా కలెక్షన్లపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. ముఖ్యంగా థియేటర్ల కేటాయింపు విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మంచి కంటెంట్ ఉన్నప్పటికీ స్క్రీన్ కౌంట్ తగ్గితే ఓపెనింగ్స్‌పై ప్రభావం పడటం సహజమనే అభిప్రాయం వినిపిస్తోంది. ఇప్పుడు అందరి దృష్టి సమంత తీసుకునే నిర్ణయంపైనే ఉంది. విజయ్ లాంటి భారీ స్టార్‌తో పోటీకి సిద్ధమవుతుందా? లేక వ్యాపారపరమైన లెక్కలు చూసుకుని మరోసారి విడుదల తేదీని మార్చుకుంటుందా? అనేది ఆసక్తికరంగా మారింది.

## నమ్రతా శిరోద్కర్, సితారతో ప్రియాంకా చోప్రా.. ఇంతకీ ఎక్కడ కలిశారో తెలుసా..?



బాలీవుడ్ భామ ప్రియాంక చోప్రా ప్రస్తుతం ఎస్ఎస్ రాజమౌళి-మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న వారణాసి సినిమాలో నటిస్తుందని తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్స్‌తో బిజీగా ఉంది. కాగా ప్రియాంకా చోప్రా నమ్రతా శిరోద్కర్, సితారతో కలిసి సందడి చేసింది. ఇంతకీ ఈ ముగ్గురూ కలిసింది ఎక్కడో తెలుసా..? సిటీలో ఉన్న వన్ ఆఫ్ ది హైఎండ్ మల్టీప్లెక్స్ ఏఎంబీ సినిమాస్‌లో. ఈ సందర్భంగా నమ్రతా, సితార, ప్రియాంకా చోప్రా కెమెరాకు ఫోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఫొటో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ప్రియాంకా చోప్రా ఆ తర్వాత ఏఎంబీ సినిమాస్ మేనేజ్‌మెంట్, స్టాఫ్‌తో కూడా ఫొటోలు దిగింది. ఏఎంబీ సినిమాస్‌లో సందడి చేసిన విజువల్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. వారణాసి చిత్రంలో మందాకిని పాత్రలో కనిపించబోతుంది ప్రియాంకా చోప్రా. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న వారణాసిలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న పార్టులుగా రాబోతుంది.


## ఈ వారం ఓటీటీల్లో ఎంటర్‌టైన్‌మెంట్ జాతర.. ధనుష్ 'కర' నుంచి సత్య 'జెట్లీ' వరకు భారీ లైనప్!






సినిమా ప్రేమికులకు ఈ వారం ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు పూర్తి స్థాయి వినోదాన్ని అందించేందుకు సిద్ధమయ్యాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్లు, క్రైమ్ థ్రిల్లర్లు, హారర్ కథలు, వెబ్ సిరీస్‌లు, డాక్యుమెంటరీలు ఇలా విభిన్న జానర్లతో ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. మే 25 నుంచి మే 31 వరకు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో స్ట్రీమింగ్ కానున్న సినిమాలు, సిరీస్‌లు మంచి ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ధనుష్ 'కర'పై భారీ ఆసక్తిఈ వారం ప్రేక్షకుల దృష్టిని ఎక్కువగా ఆకర్షిస్తున్న చిత్రం కోలీవుడ్ స్టార్ ధనుష్ నటించిన 'కర'. దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో మమితా బైజు కథానాయికగా నటించారు. థియేటర్లలో మిక్స్‌డ్ టాక్ అందుకున్నప్పటికీ ధనుష్ నటనకు మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్స్, క్లైమాక్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ చిత్రం మే 28 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. 'లీడర్'తో వస్తున్న శరవణన్‌ప్రముఖ వ్యాపారవేత్త, నటుడు లెజెండ్ శరవణన్ నటించిన 'లీడర్' కూడా ఈ వారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఆర్ఎస్ దురై సెంథిల్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పాయల్ రాజ్‌పుత్, ఆండ్రియా, శ్యామ్, లాల్, బాహుబలి ప్రభాకర్ కీలక పాత్రలు పోషించారు. యాక్షన్ ప్రధానంగా రూపొందిన ఈ చిత్రం మే 29 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి రానుంది .ఓటీటీలోకి వచ్చిన సత్య 'జెట్లీ'కమెడియన్ సత్య హీరోగా నటించిన తొలి ప్రధాన చిత్రం 'జెట్లీ' ఇప్పటికే ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. దర్శకుడు రితేష్ రానా తెరకెక్కించిన ఈ కామెడీ పోషించారు.


## రంభ కుటుంబంలో విషాదం.. తండ్రి మృతి, భావోద్వేగ పోస్ట్‌తో కన్నీటి నివాళి అర్పించిన నటి






ఒకప్పుడు దక్షిణాది సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలుగొందిన నటి రంభ కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆమె తండ్రి వెంకటేశ్వరావు అనారోగ్య సమస్యలతో కన్నుమూసినట్లు సమాచారం. ఈ వార్త తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రంభ జీవితంలో అత్యంత కీలక పాత్ర పోషించిన వ్యక్తుల్లో ఆమె తండ్రి కూడా ఒకరని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా రంగంలో రంభ ఎదుగుదలకు ఆమె కుటుంబం నుంచి బలమైన మద్దతు లభించింది. ముఖ్యంగా తన సినీ ప్రయాణం ప్రారంభ దశలో ఆమెకు తండ్రి వెంకటేశ్వరావు అండగా నిలిచినట్లు గతంలో రంభ పలు సందర్భాల్లో పేర్కొన్నారు. కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా కుటుంబం నుంచి వచ్చిన ప్రోత్సాహమే తనను ముందుకు నడిపించిందని ఆమె చెప్పిన సందర్భాలున్నాయి. తండ్రి మృతిపై రంభ సోషల్ మీడియా ద్వారా తీవ్ర భావోద్వేగంతో స్పందించారు. తన అధికారిక ఖాతాలో చేసిన పోస్ట్‌లో, "నువ్వు లేకుండా నేను లేను నాన్న.. నా జీవితంలో నువ్వు నింపిన శూన్యాన్ని ఎవరూ భర్తీ చేయలేరు. నిన్ను ఎప్పటికీ మిస్ అవుతూనే ఉంటాను" అంటూ తన మనసులోని బాధను వ్యక్తం చేశారు. ఆమె షేర్ చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ విషాద వార్త తెలిసిన తర్వాత పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా రంభకు సానుభూతి తెలియజేస్తున్నారు. ఈ కష్టకాలంలో ఆమె కుటుంబానికి ధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ సంతాప సందేశాలు పోస్ట్ చేస్తున్నారు. ఒకప్పుడు తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రంభ.. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైనప్పటికీ అభిమానుల్లో మాత్రం అదే ఆదరణను కొనసాగిస్తున్నారు.

## ధనుష్ 'కర' ఓటీటీ రిలీజ్ బిగ్ అప్‌డేట్.. ఐదు భాషల్లో స్ట్రీమింగ్‌కు నెట్‌ఫ్లిక్స్ గ్రీన్ సిగ్నల్!




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'కర' సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ అదిరిపోయే వార్త చెప్పింది. థియేటర్లలో సందడి చేసిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే మే 28 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభం కానుందనే వార్తలు వినిపించగా.. తాజాగా ఈ మూవీ భాషల విషయంలో కూడా అధికారిక స్పష్టత వచ్చింది. కేవలం తమిళ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులను దృష్టిలో పెట్టుకుని నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో అందుబాటులోకి తీసుకురానుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో కూడా ఈ సిని మాను మే 28 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేయడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన ఈ చిత్రంలో ధనుష్ 'కరస్వామి' అనే లోకల్ దొంగ పాత్రలో కనిపిం చనున్నారు. తన కెరీర్‌లో మరో డిఫరెంట్ క్యారెక్టర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. సినిమా థియేటర్లలో విడుద లైనప్పుడు మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. ధనుష్ నటన, యాక్షన్ సన్నివేశాలు మంచి ప్రశంసలు అందుకున్నాయి. ప్రత్యేకంగా క్లైమాక్స్ ఎపిసోడ్ సినిమాకు హైలైట్‌గా నిలిచిందని ప్రేక్షకులు అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియాలో కూడా పలువురు ఫ్యాన్స్ "ధనుష్ వన్ మ్యాన్ షో" అంటూ కామెంట్లు చేశారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మమితా బైజు నటించగా.. జయరామ్, కరుణాస్ కీలక పాత్రల్లో కనిపించారు. ప్రముఖ నిర్మాత డాక్టర్ ఇషారి కె. గణేష్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మించా రు. థియేటర్లలో అవకాశం అని చెప్పొచ్చు.

## రామ్ చరణ్‌కి బుమ్రా కౌంటర్ ఇచ్చాడా.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్ట్!








పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలను సృష్టిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ స్పోర్ట్స్ డ్రామాలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. ఇటీవల విడుదలైన ట్రైలర్, పాటలు సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చాయి. సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుండటంతో మేకర్స్ ప్రమోషన్స్‌ను కూడా అదే స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల భోపాల్‌లో జరిగిన మ్యూజిక్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. అయితే ఈ ఈవెంట్‌లో జరిగిన ఒక చిన్న పొరపాటు ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది.

ఈవెంట్‌లో హోస్ట్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ రామ్ చరణ్ భారత స్టార్ క్రికెటర్ జస్ప్రీత్ బుమ్రాను పొరపాటున "ఫుట్‌బాల్ ప్లేయర్"గా సంబోధించారు. ఈ కామెంట్స్ క్షణాల్లో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో పలువురు నెటిజన్లు, మీమ్ క్రియేటర్లు చరణ్‌ను ట్రోల్ చేయడం ప్రారంభించారు. అయితే తన తప్పును వెంటనే గుర్తించిన రామ్ చరణ్ అదే వేదికపై స్పందించారు. తాను కొన్నిసార్లు పేర్లు మర్చిపోతానని, అది ఒక సాధారణ మానవ తప్పిదమని తెలిపారు. అలాగే బుమ్రా అంటే తనకు చాలా ఇష్టమని చెబుతూ క్షమాపణలు కూడా చెప్పారు. ఈ ఘటన తర్వాత సోషల్ మీడియాలో మరో విషయం వైరల్‌గా మారింది. రామ్ చరణ్ ఫోటోతో పాటు "నో ప్రాబ్లం యశ్ భాయ్.. నేను మీకు పెద్ద ఫ్యాన్‌ని.. మీ 'టాక్సిక్' సినిమా కోసం ఎదురుచూస్తున్నాను" అనే కామెంట్‌తో ఒక పోస్ట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీనిని చాలామంది జస్ప్రీత్ బుమ్రానే షేర్ చేశారని ప్రచారం చేస్తున్నారు. అయితే ఇందులో నిజం లేదని తెలుస్తోంది. ఇది అభిమానులు, మీమ్ పేజీలు క్రియేట్ చేసిన ఎడిటెడ్ పోస్ట్ మాత్రమే. బుమ్రా అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో ఇలాంటి పోస్ట్ ఎక్కడా కనిపించలేదు. అయినా సరే ఈ మీమ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ఇక 'పెద్ది' సినిమా విషయానికి వస్తే, ఇది గ్రామీణ క్రీడల నేపథ్యంలో రూపొందుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం.

## స్టార్ హీరోల బ్లాక్‌బస్టర్ల వెనుక త్రిష మ్యాజిక్?.. 'లక్కీ ఛార్మ్'గా వైరల్ అవుతున్న సౌత్ క్వీన్!



సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న త్రిష మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. వరుసగా కోలీవుడ్ స్టార్ హీరోల కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఆమె భాగం కావడం ఇప్పుడు అభిమానుల మధ్య ఆసక్తికర చర్చకు దారితీసింది. దీంతో "త్రిష లక్కీ ఛార్మ్" అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఇటీవల ఓ అభిమాని సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ విపరీతంగా వైరల్ అయింది. ప్రముఖ హీరోలు అజిత్, విజయ్, సూర్య కెరీర్‌లలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో త్రిష హీరోయిన్‌గా నటించడాన్ని ప్రస్తావిస్తూ.. "వారి బ్లాక్‌బస్టర్ విజయాల వెనుక త్రిష మ్యాజిక్ ఉంది" అంటూ రాసుకొచ్చాడు. ఈ పోస్టును త్రిష తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీతో స్పందించింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

ప్రస్తుత తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో త్రిష నటించిన 'లియో' సినిమా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రం 2023లో విడుదలై ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. విజయ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ఇది నిలిచింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కూడా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ రూపొందించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో త్రిష కీలక పాత్రలో నటించింది. ఈ సినిమా రూ.248 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి అజిత్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచినట్లు ప్రచారం జరుగుతోంది.

కొంతకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న సూర్య.. 'కరుప్పు' (తెలుగులో 'వీరభద్రుడు') సినిమాతో మళ్లీ విజయాన్ని అందుకున్నాడు. ఈ చిత్రంలో త్రిష లాయర్ ప్రీతి పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు సమాచారం. ఈ మూడు సినిమాల్లో కూడా త్రిష హీరోయిన్‌గా కనిపించడంతో.. అభిమానులు ఆమెను "లక్కీ ఛార్మ్" అంటూ ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం త్రిష తెలుగులో మెగాస్టార్ చిరంజీవి చిత్రంలో నటిస్తోంది.

## టాలీవుడ్‌లో థియేటర్ల సంక్షోభం.. రంగంలోకి దిగిన చిరంజీవి, 'పెద్ది' రిలీజ్‌పై ఉత్కంఠ!



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో గత కొన్ని రోజులుగా నిర్మాతలు, సింగిల్ స్క్రీన్ థియేటర్ల యజమానుల మధ్య కొనసాగుతున్న వివాదం ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. కలెక్షన్లలో వాటా పద్ధతి అయిన 'పర్సంటేజ్ సిస్టమ్' అంశంపై రెండు వర్గాల మధ్య విభేదాలు మరింత తీవ్రరూపం దాల్చడంతో, పరిశ్రమలో పెద్దదిక్కుగా భావించే మెగాస్టార్ చిరంజీవి ఈ సమస్య పరిష్కారానికి స్వయంగా ముందుకు రావడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ ప్రతినిధులు చిరంజీవిని ఆయన నివాసంలో కలవనున్నట్లు సమాచారం. ఈ భేటీ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. పరిశ్రమ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉన్న ఈ సమావేశంపై అందరి దృష్టి పడింది.

రెంటల్ విధానంపై ఎగ్జిబిటర్ల అసంతృప్తి ప్రస్తుతం మల్టీప్లెక్స్‌లలో కలెక్షన్ల ఆధారంగా పర్సంటేజ్ షేరింగ్ విధానం అమలులో ఉంది. అయితే సింగిల్ స్క్రీన్ థియేటర్ల విషయంలో మాత్రం పాత ఫిక్స్‌డ్ రెంటల్ పద్ధతినే కొనసాగిస్తున్నారని ఎగ్జిబిటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల ప్రభావం, విద్యుత్ ఛార్జీల పెరుగుదల, నిర్వహణ ఖర్చులు భారీగా పెరగడం వల్ల సింగిల్ స్క్రీన్ థియేటర్ల పరిస్థితి క్లిష్టంగా మారిందని వారు చెబుతున్నారు. సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా ఒకే స్థిర అద్దె చెల్లించాల్సి రావడం తమపై తీవ్ర ఆర్థిక భారం పెడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో అమలవుతున్న రెవెన్యూ షేరింగ్ విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'పెద్ది' జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా విడుదల సమయంలోనే ఈ వివాదం మరింత వేడెక్కింది. 'పెద్ది' సినిమా నుంచే పర్సంటేజ్ విధానం అమలు చేయాలని తెలంగాణ ఎగ్జిబిటర్ల సంఘం పట్టు బడుతున్నట్లు తెలుస్తోంది. ఈ డిమాండ్ అమలు కాకపోతే సినిమా ప్రదర్శనపై నిర్ణయం తీసుకుంటామని కూడా సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. అదే సమయంలో టికెట్ ధరల పెంపుపై కూడా ఎగ్జిబిటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567